

జీవించేందుకే మనిషి తినాలి
సమాజ సంక్షేమానికి జీవించాలి
- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం
పవర్
అక్షరమే ఆయుధం

www.janaswaram.com

## పాఠకులకు విజ్ఞప్తి

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 4 | సంచిక : 84 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 05-10-2024 | పేజీలు : 7

### తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వివాదం..

# స్వతంత్ర సిట్ ఏర్పాటుకు సుప్రీం ఆదేశం

**దిల్లీ, అక్టోబర్ 4 (జనస్వరం) :** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వినియోగించారన్న ఆరోపణల అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఐదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీనిలో సీబీఐ నుంచి ఇద్దరు, ఏపీ ప్రభుత్వం తరఫున ఇద్దరు పోలీసు అధికారులు, ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి ఒక సీనియర్ అధికారి సభ్యులుగా ఉండాలని సూచించింది. స్వతంత్ర సిట్ దర్యాప్తును సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షిస్తారని తెలిపింది. కోట్లాది భక్తుల విశ్వాసాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు సుప్రీంకోర్టు పేర్కొంది. అంతకుముందు కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన అభిప్రాయాన్ని సుప్రీంకోర్టుకు తెలిపారు. "మొత్తం అంశాన్ని పరిశీలించాను. ఇది భక్తుల మనోభావాలకు చెందిన విషయం. దర్యాప్తు కొనసాగాలని కోరుకుంటున్నాం. రాష్ట్ర ప్రభుత్వ సిట్ సభ్యులపై ఎలాంటి సందేహాలు లేవు. అయితే స్వతంత్ర విచారణ కోరుకుంటున్నారు కాబట్టి.. సీనియర్ కేంద్ర అధికారి పర్యవేక్షణ ఉంటే మరింత విశ్వాసం పెరుగుతుంది" అని చెప్పారు.

వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డిపై ఆగ్రహం

పిటిషనర్లలో ఒకరైన వైసీపీ ఎంపీ, తితిదే మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తనపై విజిలెన్స్ విచారణ అంశాన్ని దాచిపెట్టారు.



విజిలెన్స్ విభాగం నుంచి వచ్చిన నోటీసులు.. దానిపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని సుప్రీంకోర్టుకు ఆయన చెప్పలేదు. రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాదులు ఈ అంశాన్ని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వైవీ సుబ్బారెడ్డి తీరుపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. భక్తుల మనోభావాలతో కూడిన వ్యవహారాన్ని రాజకీయంగా వాడుకోవద్దని సూచించింది. కోర్టులను రాజకీయ వేదికలుగా వినియోగించవద్దని వ్యాఖ్యానించింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి పర్యవేక్షణలో కమిటీ ఏర్పాటుకు ధర్మాసనం విముఖత వ్యక్తం చేసింది. ఈ వివాదంపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక విచారణ జరిపించాలని కోరుతూ.. మాజీ ఎంపీ సుబ్రహ్మణ్య స్వామి, వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, విక్రమ్‌సంపత్ అనే భక్తుడు, సుదర్శన్ టీవీ ఎడిటర్ సురేష్ ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై సోమవారం విచారణ చేపట్టిన ధర్మాసనం.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ఏర్పాటుచేసిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్నే (సిట్) కొనసాగించాలా? లేదంటే ప్రత్యేక స్వతంత్ర దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేయాలా అన్న అంశంపై కేంద్రం తరఫున అభిప్రాయం చెప్పాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు సూచించింది. అనంతరం విచారణను గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు వాయిదా వేసింది. ఆ ప్రకారం 3.30కి ధర్మాసనం ముందు హాజరైన తుషార్ మెహతా.. తాను నాలుగో కోర్టులో మరో కేసు విచారణలో ఉన్నందున ఈ కేసు విచారణను శుక్రవారం ఉదయం 10.30కి తీసుకోవాలని ధర్మాసనానికి విన్నవించారు. ఆయన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ బీఆర్ గవాయి.. కల్తీ నెయ్యి వివాదం కేసును శుక్రవారం మొదటి నంబర్ కింద విచారించడానికి అంగీకరిస్తూ వాయిదా వేశారు. నేడు విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని ఆదేశించింది.




# సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నాం: సీఎం చంద్రబాబు







**అమరావతి, అక్టోబర్ 4 (జనస్వరం) :** తిరుమల లడ్డూ వివాదంపై స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. దీనిపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. "తిరుమల లడ్డూ కల్తీ ఘటనపై సీబీఐ, ఏపీ పోలీస్, ఎఫ్ఎస్-ఎస్ఏఐ సభ్యులతో సిట్ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నాం. 'సత్యమేవ జయతే', 'ఓం నమో వేంకటేశాయ'" అని సీఎం పేర్కొన్నారు.

లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతిస్తున్నాం

**డిప్యూటీ సీఎం పవన్..**

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వివాదంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర మాజీ మంత్రి, సింహాచలం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ అశోక్ గజపతిరాజు అన్నారు. ఐదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించడం మంచి పరిణామమని పవన్ కల్యాణ్ చెప్పారు. సుప్రీం ఆదేశాలకు అనుగుణంగా సీబీఐ నుంచి ఇద్దరు, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇద్దరు అధికారులు, ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ. నుంచి ఒక సీనియర్ అధికారి సభ్యులుగా ఉండే స్వతంత్ర సిట్ విచారణ ద్వారా నిజాలు నిగ్గు తేలుతాయని అశోక్ గజపతి రాజు అన్నారు.

**దోషులను తేల్చాలి..**

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.."తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించారన్న వార్త వెల్లడైనప్పటి నుంచి సనాతన ధర్మాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ ఆందోళనతో ఉన్నారు. గత పాలకులు నియమించిన టీటీడీ బోర్డు హయాంలో లడ్డూ ప్రసాదం, స్వామివారి కైంకర్యాలు, అన్న ప్రసాదం అన్నింటా నాణ్యతా ప్రమాణాలు లోపించాయనే భక్తులు ఆవేదనను సిట్ పరిగణనలోకి తీసుకోవాలి. పవిత్ర క్షేత్రం తిరుమలలో గత పాలక మండళ్లు చేసిన నిర్ణయాలు, వారి పాలనా తీరును సమగ్రంగా సమీక్షించి సంస్కరించే బాధ్యతను సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకుంది. తప్పుడు నిర్ణయాలకు, అపవిత్ర చర్యలకు కారకులైన వారిని నిబంధనల ప్రకారం బాధ్యులను చేస్తాం. స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం. ఇప్పటికైనా వారి విచారణ ద్వారా దోషులను తేల్చే అవకాశం ఉంటుంది. దోషులు తేలితే వారిపై కఠిన చర్యలు ఉంటాయి. ఇలాంటి శిక్షల వల్ల మరోసారి ఎవరూ స్వామివారి విషయంలో అపవిత్ర పనులకు పాల్పడే అవకాశం లేకుండా చేస్తాం" అన్నారు.


**ల్యాబ్ అవసరం..**

తిరుపతి లడ్డూ వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పు స్వాగతిస్తున్నట్లు కేంద్ర మాజీ మంత్రి, సింహాచలం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ అశోక్ గజపతిరాజు అన్నారు. విచారణ త్వరగా చేపట్టి సిట్ నివేదిక ఇవ్వాలని కోరుకుంటున్నట్లు ఆయన చెప్పారు. స్వామివారి ప్రసాదం విషయంలో దుర్మార్గానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని గజపతిరాజు కోరారు. వైసీపీ ప్రభుత్వంలో తిరుపతితోపాటు అనేక దేవాలయాల్లో ప్రసాదం క్వాలిటీ పడిపోయిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కామన్ గుడ్ ఫండ్‌తో ప్రతి జిల్లాలో ఒక లేబొరేటరీ ఏర్పాటు చేయాలి. ప్రసాదాలపై అనుమానం వస్తే అక్కడ టెస్టులు చేయాలి. గతంలో నమ్మకంపైనే దేవాలయాలు నడిచేవి. ఇప్పుడు భక్తులకు ట్రస్టులపై నమ్మకాలు పోయాయి. దేవాలయాల్లో నిబంధనలు సడలించారు. అందుకే ఇలాంటి పరిస్థితులు దాపురించారు. మతంలో రాజకీయాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. ఆలయాల పవిత్రతను కాపాడాల్సిన అవసరం ఉంది.

**వాటిపై చర్యలేవి..**

దేవాలయాలను రాజకీయాలకు దూరం చేయాలి. ఇంట్లో ఒక మతం రోడ్డుపై మరో మతం ఉండకూడదు. వైసీపీ అధినేత జగన్ ఓ జోకర్‌లా తయారయ్యారు. దొంగలు నీతులు బోధిస్తున్నారు. ఆలయాల్లో పాతదర్శకత పెంచాల్సిన అవసరం ఉంది. నేను చాలా మంది ముఖ్యమంత్రిలను చూశా. అన్ని వ్యవస్థలూ నాశనం చేసిన ముఖ్యమంత్రి జగనే. గతంలో రాముడు తల తీసిన వారిని ఇప్పటివరకూ పట్టుకోలేదు. రాష్ట్రంలో 200 ఘటనలు జరిగితే ఎవరి మీదా చర్యలు లేవు. దేవాలయాల్లో ఆచారాలు ఆనవాయితీలు కొనసాగించాలి. ఎండోమెంట్ డిపార్ట్మెంట్‌లోనూ కొంత తుప్పు పట్టింది. దాన్ని తొలగించాల్సిన అవసరం ఉంది. మతానికి ప్రభుత్వం డబ్బులివ్వదు. మతం నుంచి ప్రభుత్వాలు కూడా డబ్బులు తీసుకోకూడదు. సనాతన ధర్మంపై పవన్ కల్యాణ్ చేసిన ప్రతిపాదన స్వాగతిస్తున్నాం. పవన్ కల్యాణ్ కమిట్మెంట్‌తో పని చేస్తున్నారు" అని అన్నారు.

## జీవితం - వి"చిత్రం"




twitter : @telugu toonz

## ఈ రోజు పంచాంగం వేళలు

**తేదీ : 05 అక్టోబర్ 2024,**

**తిథి : శుద్ధ విదియ (05తా తె.05:36వ.కు)**

**నక్షత్రం : స్వాతి (రా.09:37 వ.కు)**

**బ్రహ్మ ముహూర్తం : తె.04:16ల తె.05:04,**

**రాహుకాలం : ఉ.08:49ల నుండి ఉ.10:17,**

**యమగండం : మ.01:14ల నుండి మ.02:43,**

**వర్జ్యకాలం : తె.01:00, తె.03:00, 6తా తె.03:51ల, తె.05:51**

## ఈ రోజు నమాజ్ వేళలు

**తేదీ : 05 అక్టోబర్ 2024**

**ఫజర్ : తెల్లవారుజామున గం. 04:56**

**సూర్యోదయం : ఉదయం గం. 06:07**

**జొహర్ : మధ్యాహ్నం గం. 12:05**

**అసర్ : సాయంత్రం గం. 03:27**

**మఘ్రిబ్ : సాయంత్రం గం. 06:02**

**ఇష : రాత్రి గం. 07:14**




జన స్వరం

విలేకరులు కావలెను

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..
అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్
ఫోన్ నెం : 7013030690
మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

# నేడు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం..

ఆదియుగం నుంచి ఆధునికయుగం వరకు మనిషికి జ్ఞానాన్ని పంచి జీవితానికి బాటలు వేసే అక్షర కార్మికుడు.. మనందరికీ విద్యా బుద్ధులు నేర్పే గురువు. అందుకే పెద్దలు మాతృదేవో భవ.. పితృదేవో భవ.. ఆచార్య దేవో భవ అంటూ తల్లిదండ్రుల తరువాత స్థానం గురువుకి ఇచ్చారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజు (సెప్టెంబర్ 5) ని భారతీయులు ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటుంటే.. ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 5న 'ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం'గా 1994 నుండి జరుపుకుంటున్నారు.

**దాదాపు 100 దేశాల్లో జరిగే వేడుక :**


సాధారణ ఉపాధ్యాయుడు పాఠాల్ని బోధిస్తాడు. మంచి ఉపాధ్యాయుడు వాటిని వివరిస్తాడు. ఉత్తమ ఉపాధ్యాయుడు విశదీకరిస్తాడు. గొప్ప ఉపాధ్యాయుడు స్ఫూర్తి అందిస్తాడు. అందుకే మరి గురువులను పూజిస్తూ ఈ రోజు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని దాదాపు 100 దేశాలు జరుపుకుంటున్నాయి. ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ యునెస్కో 1994లో అక్టోబర్ 5వ తేదీని 'వరల్డ్ టీచర్స్ డే'గా ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని అక్టోబర్ 5న జరుపుకుంటారు. మొదటిసారిగా దీన్ని 1994లో ప్రారంభించారు. యునెస్కోతో పాటు ఎడ్యుకేషన్ ఇంటర్నేషనల్ అనే సంస్థ కలిసి వరల్డ్ టీచర్స్ డేను నిర్వహిస్తున్నాయి. ఈ రోజు, పాఠశాలలు, కళాశాలలలో వారి ఉపాధ్యాయులకు సంబంధించి కార్యక్రమాలు నిర్వహిస్తారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుని గౌరవిస్తారు.

**ప్రాముఖ్యత :**

ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయుల సేవ విద్యార్థులకు విద్యను అందించడానికి వారు చేసిన కృషిని గుర్తించారు. ఉపాధ్యాయ వృత్తికి సంబంధించిన సవాళ్లను పరిగణలోకితీసుకుని సమస్యలను పరిష్కరించి హక్కులను ఇస్తూ.. బాధ్యతలను తెలియజేస్తారు.

**ఉపాధ్యాయులకు పాదాభివందనాలు :**

ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది గురువులున్నారు. వీరు ఎంతోమంది విద్యార్థులను సమాజానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులుగా తీర్చిద్దిదారు. అన్నె సలీవాన్, నాన్సీ ఎట్‌వెల్, హెలెన్ కెల్లర్, అల్బర్ట్ ఐన్‌స్టీన్, అరిస్టాటిల్, అయాన్ ర్యాండ్, గెలీలియో, న్యూటన్, పైథాగారస్, కన్‌ఫ్యూసియస్, సర్వేపల్లి రాధాకృష్టన్, అబ్దుల్ కలామ్ మొదలైన వారంతా ఎంతోమందిని తీర్చిదిద్ది మరెంతోమందికి ఆదర్శంగా నిలిచారు. దక్షిణామూర్తి, విశ్వామిత్రుడు, సాందీపుడు, పరుశురాముడు, ఆదిశంకరాచార్యులు, ద్రోణాచార్య, పరమహంస మొదలైన వారు ఇప్పటికీ గొప్ప గురువుగా పూజలను అందుకుంటున్నారు. గురువుని మనదేశంలోనే కాదు దేశదేశాల్లో కూడా ఎంతో గౌరవిస్తారు.







## ఎడిటోరియల్

**కన్‌ఫ్యూసియస్ :**

చైనీయులు ఉపాధ్యాయ దినోత్సవాన్ని కన్‌ఫ్యూసియస్ పుట్టిన రోజైన ఆగస్టు 27న జరుపుకుంటారు. తొలిసారిగా ప్రైవేటు పాఠశాలను ప్రారంభించిన గొప్ప వ్యక్తిగా కనుఫ్యూసియస్ పేరు. తత్వవేత్తగా పేరుపొందిన కన్‌ఫ్యూసియస్ అనేక విలువైన పుస్తకాలు కూడా రాశారు. టీచర్ గా అనేక మంది విద్యార్థులకు భవిష్యత్ నిచ్చారు.

**హెలెన్ కిల్లర్ స్ఫూర్తి :**

అంధులకు, బధిరులకు, మూగవారికి వారధిగా వికలాంగుల సారథిగా పేరుపొందిన హెలెన్ కిల్లర్ ఎందరెందరికో స్ఫూర్తినిచ్చారు. కెల్లర్‌కు విద్యాబుద్ధులు నేర్పిన ఘనత అన్నా సలీవాన్‌దే. ఆ తర్వాత హెలెన్ ఎంతో సాధించింది. మహా వక్తగా, విశేష మానసిక శక్తిగా ఎదిగిందంటే దానికి కారణం తను విద్యాబుద్ధులు నేర్చుకోవడమే. భావితరాలకు విద్యాప్రణాళికలు ఎలా ఉండాలనే అంశంపై ఉపాధ్యాయుల మద్దతు కూడగట్టేందుకు విద్యాలయాలలో వేడుకగా దీన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం ప్రధాన లక్ష్యం 'విశ్వవ్యాప్తంగా ఉన్న విద్యావేత్తలను ప్రశంసించడం వారి నైపుణ్యాలను అంచనావేయడం, వాటిని మెరుగుపరచడం'. బోధనకు సంబంధించిన సమస్యలను చర్చించుకోవడానికి దీన్ని ఒక అవకాశంగా పరిగణిస్తున్నారు.



**జమ్ము సాయి కల్యాణ్,
మేనేజింగ్ డైరెక్టర్,
పొలిటికల్ అనలిస్టు,
జనస్వరం మీడియా.**

## కూతురి కోసం.. ఓ తండ్రి మనోవేదన
# "ఒక తండ్రి ప్రేమ"



తండ్రి ప్రేమకు హద్దులు లేవు. దూరాలను సైతం తగ్గిస్తుందని చిన్ని ఆశ. ఇది సమయం. స్థలం, సముద్రాన్ని దారిగా మారిపోయి.. నా కూతుర్ని చేరుకోనేందుకు సాయపడుతుందని నా నమ్మకం.. ఆమె ఎక్కడ ఉన్నా. ప్రతి క్షణం తన శ్వాసలో నేను ఉంటాను.. భౌతికంగా మేము దూరంగా ఉన్న కూడా రక్త సంబంధం ఎప్పటికి తను ఎప్పటికి నా బంధమే అంటూ రుజువు చేస్తునే ఉంటాయి. మన హృదయాలు విడిపోయినప్పటికీ.. ప్రేమ మాత్రం విడదీయలేనంతగా ముడిపడి ఉన్నాయి.. అది కుళ్లు, కుతంత్రం, అహంతో విర్రవీగుతున్న కొందరు గ్రహించాలి..



**జమ్ము సాయి కల్యాణ్,
పొలిటికల్ అనలిస్టు,
మేనేజింగ్ డైరెక్టర్,
జనస్వరం మీడియా.**

# నాన్న

వ్యవసాయం తప్ప వేరే బ్రతుకే తెలీదు.వమా పక్కూరిలో శివరామ్ అనే వ్యక్తి తన చెల్లెలిని నాకిచ్చి పెళ్లి చేయాలనుకున్నాడు. నా స్నేహితుడితో నా గురించి అన్ని వివరాలు తెలుసుకున్నాడు. మా ఊరిలో కూడా నా గురించి విచారించారట. నా స్నేహితుడు కూడా వాళ్ళ కుటుంబం గురించి, ఆ అమ్మాయి గురించి అన్నీ తెలుసుకున్నాడు. ఆఖరికి ఆ అమ్మాయి, వాళ్ళ కుటుంబం మంచిదని తెలిసింది. అందుకే నా స్నేహితుడే దగ్గర ఉండి నా పెళ్లి జరిపించాడు. నా భార్య పేరు అన్నపూర్ణ. ఆమెకి ఒక అన్న, అమ్మ మాత్రమే ఉండేవారు. వాళ్ళ నాన్న మా పెళ్లికి ఆరు సంవత్సరాల క్రితంమే చనిపోయాడట. వాళ్లకి పెద్దగా ఆస్తులు అంతస్తులు ఉండేది కాదు. అందుకే వాళ్లు కట్నం ఇస్తానన్నా నేను తీసుకోలేదు. ఒక మూడు ఎకరాల పొలం, ఒక రెండు మేకలు, ఒక గుడిసిల్లు. కానీ, వాళ్ళకి చాలా మంచి మనసు. అయినా ఈ సమాజంలో ఉన్నోళ్ళ కంటే లేనోళ్ళే మర్యాదగా మాట్లాడుతారు. (ఏదో ఒక సంఘటన గుర్తుకొచ్చి అలా చెప్తాడు). అలా మా పెళ్లి జరిపించాడు నాగభూషణం. ఇంతకీ నా స్నేహితుడికి నేను జీవితాంతం రుణపడిపోయి ఉంటానని అన్నాను కదా అన్న. ఆ మాట ఎందుకన్నానంటే నా కోసం వాడి జీవితాన్నే త్యాగం చేసాడన్న. వాడికి పెళ్లి అయితే వాడికి వచ్చే భార్య మా స్నేహాన్ని అర్థం చేసుకుని మాతో కలిసి పోతుందో, లేదో. నా కొడుకుని వాళ్ల కొడుకుగా భావిస్తుందో లేదో. నా కొడుకుని సరిగ్గా చూసుకుంటుందో లేదో అని వాడు పెళ్లి చేసుకోలేదు. నా కొడుకుకి తండ్రిలా మారాడు నాకు చిరకాల మిత్రుడులా మిగిలిపోయాడు. బహుశా వచ్చే జన్మలో కూడా వాడి రుణం తీర్చుకోలేనేమో అంటూ పుట్టెడు దుఃఖంలో సమాధానం ఇస్తాడు. ఇదంతా మాట్లాడేసరికి పొద్దున 8:30 అవుతుంది. నింగి వైపు చూస్తే వర్షం పడేలా ఉన్నట్టుంటుంది. ఇలా ఉంటే ఎలా వెళ్తాం ఇక్కడే ఎక్కడైనా విశ్రాంతి తీసుకుందామా? వర్షం ఎక్కువ పడేలా ఉంది. ఇక మనం బయలు దేరబోయేది కొండ ప్రాంతానికి అక్కడ ఆశ్రయం కూడా పెద్దగా దొరకదు. కాబట్టి ఇక్కడే ఆ జలపాతం దగ్గరో లేదా ఇంకెక్కడైనా కూర్చుందాం అని గంగాధర్ సైన్యం నుంచి శంకర్ని తీసుకొచ్చిన వ్యక్తి అంటాడు. లేదు నేను ఎలాగైనా బయలుదేరాలి. కనీసం నాకు దారి చెప్పండి నేనన్నా వెళ్తానని శంకర్ అంటాడు. ఇప్పుడు వర్షం పడేలా ఉంది ఎలా వెళ్తాం. వర్షం లో తడిస్తే మళ్లీ రేపు ప్రయాణం చేయాలేం. కాబట్టి ఇక్కడే ఎలాగైనా ఉండిపోయి, ఒక వేళ వర్షం రాకపోతే బయలుదేరుదాం మేము మాత్రం ఇక్కడ ఉండి ఏం చేస్తాం చెప్పు అని ఉమాపతి అంటాడు. నేను వర్షంలో తడిసిన పర్వాలేదు కానీ ఎలాగైనా ఇంటికి మాత్రం చేరుకోవాలి అని శంకర్ అంటాడు.నువ్వేం భయపడకు. నిన్ను ఎలాగైనా చేరుస్తాం. కాస్త ఆలస్యమైన ఏం పర్వాలేదులే అని ఉమాపతి అంటే లేదన్న, నేను ఎలాగైనా ఇప్పుడే బయలుదేరాలి. ఇప్పుడు బయలుదేరితేనే కదా ఇంకో రెండు రోజుల్లో నేను మా ఊరు చేరుకోగలను. నా కొడుకుని చూడగలను. తన కొడుకుని చూడాలని తాపత్రయపడుతున్నాడన్న అంటూ అందరూ ఒక చిన్న నవ్వు నవ్వుతారు. సరేలే మహేష్ నువ్వు శంకర్ ని జగదాంబక్క ఇంటి వరకు వదిలేసి వస్తావా అని ఉమాపతి అడుగుతాడు. సరే అన్న చేర్చేసి వస్తానులే. మళ్లీ ఎక్కడ కలుసుకుందాం అని మహేష్ అడుగుతాడు. ఎల్లమ్మ గుడి దగ్గర కలుసుకుందాంలే అక్కడికి వచ్చి ఒక అరగంట చూడు. ఒకవేళ మేము అక్కడికి రాకపోతే చిన్నమ్మదేవి ఆలయం దగ్గర కూర్చో ఎలాగైనా మేము అక్కడికి వస్తాం లే సరేనా.మీకు దారిలో ఆకలేస్తే ఏం చేస్తారు. అవును ఆకలికి

## సీరియల్

నువ్వు ఎలా ఉండగలవు శంకర్ అని ఉమాపతి అడిగితే, పర్లేదన్న! నేను ఆకలికి ఉండగలనులే అన్న అని శంకర్ చెప్తాడు. తన స్నేహితుడ్ని, కొడుకుని చూడబోతున్నాడనే ఆనందంలో అతను భోజనం లేకపోయినా ఉండగలడేమో అన్న అని నవ్వుతూ అంటారు. నన్ను మా ఊరు చేర్పిస్తే చాలు జీవితాంతం మీ పేరు చెప్పుకుని బతికేస్తానన్న అని శంకర్ అంటాడు. అయ్యో అలా అనకు శంకర్ అని ఉమాపతి అంటే సర్లే అన్న దారిలో పండ్లు కాయలు కోసుకొని తింటాంలే అని మహేష్ చెప్పాడు. సరే బయలుదేరండి అని ఉమాపతి అనుమతిస్తాడు. లాల్ సలాం అని మహేష్ అనగా దళం మొత్తం తిరిగి లాల్ సలాం అని అంటుంది. మహేష్ శంకర్ ప్రయాణం మొదలౌతుంది. వాళ్ళిద్దరూ కాసేపు ఏం మాట్లాడుకోరు. శంకర్ మాత్రం అప్పుడే నిద్ర లేస్తున్న పక్షుల అరుపులు, ఆకులు కదులుతున్న శబ్దాలు, వర్షం పడే ముందు చల్లగా వేస్తున్న గాలి, అడవి తల్లి అందాలను, చెట్లు, ఆకులు, పువ్వులు, మొక్కలు, ఆకులపై పడిన మంచి బిందువులను ప్రతి దాన్ని పరిశీలిస్తూ సంతోషంగా ఉన్నాడు. తన కొడుకుని చూడబోతున్నాడనో, తన స్నేహితుడ్ని కలవబోతున్నాడనో లేక అడవి తల్లి అందాలను చూసో తెలియదు. కానీ సంతోషంగా ఉన్నాడు.

(ఇంకా ఉంది)



రచయిత్రీ
ధాత్రి

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ..

**శాస్త్రోక్తంగా ధ్వజారోహణం**



**తిరుమల, అక్టోబర్ 4 (జనస్వరం) :** శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా తిరుమలలో ధ్వజారోహణ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తూ అర్చకులు గరుడపటాన్ని ఎగురవేశారు. సాయంత్రం 5.45 నుంచి 6 గంటల మధ్య మీన లగ్నంలో శాస్త్రోక్తంగా ధ్వజారోహణం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణంతో అంకురార్పణ జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి సమక్షంలో వేదగానాల మధ్య మంగళవాద్యాలు మోగుతుండగా అర్చకస్వాములు బంగారు ధ్వజస్తంభంపై గరుడధ్వజాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమం ద్వారా సకల దేవతలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు.

**శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు దంపతులు**



రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. తిరుమలలోని బేడీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న అనంతరం వెండి పళ్లెంలో పట్టు వస్త్రాలు తీసుకుని శ్రీవారి ఆలయానికి చేరుకున్నారు. పట్టు వస్త్రాలు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. తితిదే ఈవో శ్యామలరావు తదితరులు సీఎం వెంట ఉన్నారు.

## 'కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం'



**పిఠాపురం, అక్టోబరు 4 (జనస్వరం) :** పట్టణంలోని ది పిఠాపురం అర్బన్ క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ(పూర్వ అర్బన్ బ్యాంకు)కి జరుగుతున్న ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్య ర్థులను గెలిపించుకుందామని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, పిఠాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు సూచించారు. పట్టణంలోని మున్సిపల్ కల్యాణ మండపంలో శుక్రవారం వారు మాట్లాడుతూ టీడీపీ, జనసేన పార్టీల రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు ఇరుపార్టీల నేతలు కలిసి చర్చించి ఎన్‌డీఏ తరపున 5 వార్డుల్లో డైరెక్టరు పదవులకు అభ్యర్థులను పోటీలో నిలిపామని తెలిపారు. 1వ వార్డు నుంచి విళ్ల వీరవెంకట నాగేశ్వర రావు, 2 నుంచి చెల్లుబోయిన ప్రమీల, 3 నుంచి అద్దంకి వెంకటరమణ, 4 నుంచి అరిగెల ప్రసాద రావు, 5వ వార్డు నుంచి మేళం రామకృష్ణను బలపరుస్తున్నట్లు చెప్పారు. 1,3 వా ర్డుల్లో టీడీపీ తరపున, 2, 4,5వార్డుల్లో జనసేన తరపు అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు. చైర్మన్ పదవి జనసేనకు, వైస్‌చైర్మన్ పదవి టీడీపీకి కేటాయించినట్లు తెలిపారు. అంతకుముందుకు జనసేన నేతలు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, పిఠాపురం మాజీ ఎమ్మె ల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మల మధ్య ఎన్నికల్లో పోటీ అంశంపై చర్చలు జరిగాయి. సమావేశంలో కూటమి బలపరిచిన అభ్యర్థులు పాల్గొన్నారు.

## పెద్ద శేషవాహనంపై విహరించిన మలయప్పస్వామి



**తిరుమల, అక్టోబర్ 4 (జనస్వరం) :** శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ వైభవంగా జరిగింది. ఉత్సవాల్లో మొదటిరోజు రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఏడుతలల స్వర్ణ శేషవాహనం (పెద్ద శేషవాహనం)పై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. రాత్రి 9గంటలకు ప్రారంభమైన వాహన సేవ 11గంటల వరకు కొనసాగనుంది. వాహన సేవలో సీఎం చంద్రబాబు దంపతులు, ఈవో శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

**వాహన సేవ వైశిష్ట్యం..**

ఆదిశేషుడు శ్రీహరికి మిక్కిలి సన్నిహితుడు. రామావతారంలో లక్ష్మణుడుగా, ద్వాపరయుగంలో బలరాముడిగా శ్రీమన్నారాయణుడికి మిక్కిలి సన్నిహితంగా ఉన్నవాడు శేషుడు. శ్రీవైకుంఠంలోని నిత్యసూరులలో ఇతడు ఆద్యుడు, భూభారాన్ని వహించేది శేషుడే. శేషవాహనం ముఖ్యంగా దాస్య భక్తికి నిదర్శనం. ఆ భక్తితో పశుత్వం తొలగి మానవత్వం, దాని నుంచి దైవత్వం, ఆపై పరమపదం సిద్ధిస్తాయి. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయ నాలుగు మాడ వీధులలో భక్తులను ఆకట్టుకునేలా రంగవల్లులు తీర్చిదిద్దారు. గ్యాలరీలలో వేచివుండే భక్తుల సౌకర్యార్థం తాగునీరు, మరుగుదొడ్లు అందుబాటులో ఉంచారు. భక్తులు మాడ వీధుల్లోని గ్యాలరీల్లోకి ప్రవేశించేందుకు, తిరిగి వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బారికేడ్లు, క్యూలైన్ల గేట్లు ఏర్పాటు చేశారు.

# మణుగూరు ప్రధాన కూడలిలో విగ్రహాల ప్రతిపాదనను విరమించాలి

## - దళిత సంఘాల డిమాండ్

**అశ్వాపురం, అక్టోబర్ 4 జనస్వరం :** మణుగూరు ఆర్ అండ్ బీ ప్రధాన కూడలిలో రాజకీయ నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని దళిత సంఘాలు కోరుతున్నాయి. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్ ఆర్ పి ఎస్, మాదిగ జేఏసీ, ఎమ్ ఎస్ పి, మాల మహానాడు, ఇతర దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మణుగూరు పోలీస్ స్టేషన్ సమీపంలో కొందరు రాజకీయ పార్టీల ప్రముఖులు తమ నాయకుల విగ్రహాలను నెలకొల్పేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఒక పార్టీ విగ్రహం నుంచి ప్రారంభమై, అనేక పార్టీల విగ్రహాలు వచ్చే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా, ప్రధాన కూడలిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రభుత్వం అధికారిక హోదాలో ఏర్పాటు చేసినందున, అదే స్థలంలో మరో విగ్రహం ఏర్పాటు చేస్తే దళిత సంఘాలు కఠినంగా ప్రతిఘటిస్తాయని హెచ్చరించారు. ఈ చర్యలతో విగ్రహాల స్థలంపై వివాదాలు పెరగవచ్చని, రాజకీయ నాయకులు ఇలాంటి ఆలోచనలను వెంటనే విరమించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గద్దల నాగేశ్వరరావు, ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు ఇసంపల్లి కృష్ణ, దళిత సంఘ సీనియర్ నాయకుడు గద్దల రామకృష్ణ, ప్రచార కార్యదర్శి వల్లెపోగు వెంకటేశ్వర్లు, మాల మహానాడు జిల్లా నాయకులు కాలవ శాంసన్, మేకల భాస్కర్, బోయిల్ల నరసింహారావు, ఎస్సీ



సెల్ నాయకులు చుంచు రామమూర్తి, బంజారా నాయకులు భూక్యా చందు నాయక్, గద్దల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# పండగ వేళలో జీతాలు లేవా? గ్రామపంచాయతీ కార్మికుల ఆందోళన

**అశ్వాపురం, అక్టోబర్ 4 జనస్వరం :** అశ్వాపురం మండలం 24 గ్రామపంచాయతీలలో సుమారు 3 నుంచి 9 నెలల వరకు జీతాలు పెండింగ్‌లో ఉండడంతో పండగ వేళలో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని గమనించిన ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, జీతాలు లేకుండా పండగను జరుపుకోవాలా? కార్మికులు పస్తులు ఉండాలా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ అశ్వాపురం మండలంలోని ఎంపీడీవో కార్యాలయం మరియు పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈనెల 7వ తేదీ నాటికి కార్మికుల బ్యాంకు ఖాతాలలో జీతాలు జమ చేయకపోతే 8వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేపడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, పంచాయతీ కార్మికుల వివిధ సమస్యలను పరిష్కరించాలంటూ శుక్రవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు రాయపూడి రాజేష్, కార్యదర్శి ఎడెల్లి శ్రీను, మండలం నాయకులు, మేలపుర సురేందర్ రెడ్డి, తెలం వెంకటరమణ, ఈనపల్లి పవన్ సాయి, రెడ్డిబోయిన వెంకన్న,దారావత్ రాంబాబు, కొల్లు ఉప్పల్ రెడ్డి,చంద్రశేఖర్, దొడ్డ వెంకటేశ్వర్లు, బుర్ర రమేష్, పర్షిక సతీష్,



సోమరాజు, ఈరప రాజు, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# అండర్ 14 జోనల్ స్థాయి క్రికెట్ పోటీలో ఎంపిక

**భైంసా అక్టోబర్ 4 జనస్వరం :** నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వం డిగ్రీ కళాశాల మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 జోన్ స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఇందులో అదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల్ నిర్మల్, జట్లు తలపడ్డాయి. ఫైనల్ మ్యాచ్ లో మంచిర్యాల్ నిర్మల్ జట్లు తలపడాగా, నిర్మల్ జట్టు విజేతగా నిలిచింది. భైంసా వాసవి ఉన్నత పాఠశాలలో చదవు తున్న విద్యార్థి అరుష్ రెడ్డి ఎంపిక కావడంతో శుక్రవారం



పాఠశాల యాజమాన్యం చైర్మన్ రాజేశ్వేరం, ప్రధానోపాధ్యాయులు,హరి ప్రసాద్,అకాడమీ ఇంచార్జ్, సురేందర్ రెడ్డి, పీటీ ఉపాధ్యాయులు,అభినందించారు.ఈ పోటీలో పాల్గొన్నవారు ఈ నెల 7 నుంచి పది వరకూ గద్వాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారు అని వెల్లడించారు.

# రంగాను పరుష పదజాలాలతో దూషిస్తే సహించేది లేదు

## - యర్రగోపుల జయదీప్

**గుంటూరు సిటీ, అక్టోబర్ 4 (జనస్వరం) :** పేదల పెన్నిధిగా, బడుగు బలహీన వర్గాల నాయకుడిగా తెలుగు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం పొందిన దివంగత నేత వంగవీటి మోహనరంగాను పరుష పదజాలాలతో దూషించిన గౌతం రెడ్డిని త్వరలో జరగనున్న గుంటూరు-కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎన్నికలలో చిత్తుగా ఓడిస్తామని యువజన నాయకులు యర్రగోపుల జయదీప్



తెలిపారు. రంగాను విమర్శించిన గౌతం రెడ్డిని సస్పెండ్ చేసామని చెప్పిన వైసీపీ పార్టీ ఈరోజు ఎన్నికలలో ఇదే వ్యక్తిని తీసుకొచ్చి అభ్యర్థిగా నిలపడం చూస్తుంటే జగన్మోహన్ రెడ్డి దగాకోరు రాజకీయాలకి పెట్టింది పేరుగా కనపడుతుందిని విమర్శించారు. సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏ అభ్యర్థిని నిలబెట్టినా పట్టభద్రులమైన మేమంతా కలసికట్టుగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి విజయానికి అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. శాసనమండలి అంటే పెద్దల సభ కాబట్టి విజ్ఞానవంతులని పంపితే రాష్ట్ర ప్రగతికి దోహదపడుతుంది అంతేగాని భూ కబ్జాలు, రౌడీయిజాలు చేసే గౌతం రెడ్డి లాంటి వ్యక్తి మండలి గేటు కూడా తాకే అర్హత లేదని దుయ్యబట్టారు.

# 9న నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన విజయవంతం చేయండి

**యాదాద్రి భువనగిరి జిల్లా, అక్టోబర్ 4 (జనస్వరం) :** ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండానే మాదిగలను మోసం చేస్తూన్న సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ నిలుపుదల చేయాలని శుక్రవారం స్థానిక రహదారి బంగ్లా లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల జిల్లా కార్యవర్గ సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ... ముప్పై ఏండ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత భారత సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా తీర్పును ఆగష్టు1న వెలువరించింది. తీర్పును ఇచ్చిన మరుక్షణమే నిండు అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇప్పటికే ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ కి, రాబోయే నోటిఫికేషన్ లో కూడా వర్గీకరణకి అనుగుణంగా ఉంటుందని, అలాగే గ్రూపు 1 & 2, మెడిసిన్ సీట్ల కేటాయింపు, విశ్వ విద్యాలయాల్లో సీట్ల కేటాయింపు, ప్రైవేటు రంగం లో కూడా వర్గీకరణ కి అనుగుణంగా చేస్తామని హామి ఇచ్చి ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాలలో 11,062 ఉపాధ్యాయ నియామకాల్లో వర్గీకరణ అనుగుణంగా న్యాయమైన వాటా 1200ల ఉద్యోగాలు, మాదిగలు, ఉపకులాలకి రావాల్సి ఉండగా



కేవలం 200 మందికే ఉద్యోగాలు రావడం, ఈ నెల 9న నియామక పత్రాలు ఇవ్వడం మాదిగలకు, ఉపకులాలకి తీరని అన్యాయం చేసినట్టేనన్నారు. తక్షణమే నియామకాలు ఆపాలని, మాట తప్పిన కాంగ్రెస్ పార్టీ కి, సీఎం రేవంత్ రెడ్డికి మాదిగల, ఉపకూలాల ఆవేదనను తెలియజేసేందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 9న జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల నుండి జరిగే నిరసన ర్యాలీలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాలతో పాటు డీఎస్సీలో వెనకబడ్డ ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని, ఈనెల 15వ తారీకున హైదరాబాద్ నగర కేంద్రంలో జరిగే ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే ఎస్సీల వర్గీకరణ లేకుండానే నియామకాలను నోటిఫికేషన్లు నిలిపివేయాలని లేకుంటే ఈ నెల 15 తర్వాత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిరంతర కార్యచరణ రూపంలో తెలంగాణ ప్రభుత్వాన్ని మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎండబెట్టడానికి కార్యాచరణ రూపొందించుకొని తెలంగాణ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యం యస్ పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు దుబ్బ దానయ్య మాదిగ, జిల్లా కార్యదర్శి బోయ లింగ స్వామి, బండారు శివ శంకర్ మాదిగ , నారికడప నర్సింగ్ రావ్ మాదిగ,నల్ల స్వామి మాదిగ, మద్దూరి నర్సింగ్ రావ్ మాదిగ, మొగిలిపాక సత్తయ్య మాదిగ, మోత్కూపల్లి నవీన్ మాదిగ, కోయ సమ్మయ్య మాదిగ,కోళ్ల జహంగీర్ మాదిగ, గాయపాక పృథ్వీ మాదిగ, వాసాలమర్రి రవి మాదిగ, కొండగడప నరేష్ మాదిగ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం

## - స్కిల్ డెవలప్మెంట్ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**నంద్యాల అక్టోబర్ 4 జనస్వరం :** గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో ఈనెల అక్టోబర్ 8 వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి ఫిరోజ్ పేర్కొన్నారు.స్థానిక బొమ్మల సత్రం గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో ఈ జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను ఫిరోజ్ తో పాటు డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి , ప్లేస్మెంట్ ఆఫీసర్ సుబ్బన్న , స్కిన్ హబ్ కోఆర్డినేటర్ మస్తాన్ వలి



, 36వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతి తో కలసి పోస్టర్లను విడుదల చేశారు.మాట్లాడుతూ చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాలుగు కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొనబోతున్నాయని . దాదాపు 338 ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు . నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు . 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు . ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# కారంచేడులో కమ్యూనిటీ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ప్రారంభోత్సవ వేడుక

**కారంచేడు (పర్చూరు), అక్టోబర్ 04, జనస్వరం :** పర్చూరు నియోజకవర్గ పరిధిలోని కారంచేడులో, కమ్యూనిటీ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ప్రారంభోత్స వం వేడుక అత్యంత ఘనంగా జరిగింది. అతిరథ మహారథులు ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి



హాజరయ్యారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, లోక్ సభ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, దగ్గుబాటి హితేష్ చెంచురామ్ లతో కలి సి,ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు, కారంచేడులో ని లైబ్రరీ చెరువు వద్ద, కమ్యూనిటీ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను ప్రారంభించారు. మరో నూతన ప్లాంట్ కు భూమి పూజ చేశారు. ఆయా కార్యక్రమాలలో టీడీపీ, బిజెపి, జనసేన పార్టీల, ఆయా రంగాల అతిరథ మహా రథులు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. తొలుత కారంచేడులో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పర్యటించారు.ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకుని, ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు.

జన స్వరం www.janaswaram.com తెలంగాణ

# దుళ్లలో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

**కడియం, అక్టోబర్ 4 (జనస్వరం) :** శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలకు కడియం మండలం దుళ్ల లో ఘనంగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలోనే ప్రత్యేకత కల్గిన దుళ్ల మార్కెట్ సెంటర్ దేవి ఉత్సవాలును ఈ ఏడాది కూడా మునుపెన్నడూ లేని విధంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపింది .అందుకు తగ్గట్టుగా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ విద్యుద్దీప అలంకరణలు ఆకట్టుకున్నాయి.. వివిధ దేవతా మూర్తుల విద్యుద్దీప అలంకరణలు ఆకట్టుకుంటున్నాయి. అలాగే నవరాత్రులు



ఆత్యాత్మికతను పెంపొందించేలా ప్రత్యేక కార్యక్రమాలు ను ఏర్పాటు చేశామని ఉత్సవ కమిటీ తెలిపింది.. అలాగే శుక్రవారం సహస్ర నామ కుంకుమ పూజలు వేద పండితుల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే నిత్యం అమ్మ వారికి జరిగే ప్రత్యేక పూజా కార్యక్రమాలు లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కమిటీ తగిన ఏర్పాట్లు చేసింది.

# మహాత్మగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రీల ఆదర్శనీయులు

**కడియం, అక్టోబర్ 4 (జనస్వరం) :** శాంతియుతంగా దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహాత్మాగాంధీ, దేశ రెండవ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రీల జీవితాలు ఆదర్శనీయమని పలువురు నేతలు అన్నారు.. కడియం లో జై జవాన్ జై కిసాన్ సేవా సమితి ఆధ్వర్యంలో ఆ మహానేతల జన్మదిన వేడుకలను ఘనంగా




నిర్వహించారు. సేవాసమితి అధ్యక్షులు చిక్కాల ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ ఆకల వీర్రాజు, ఎంపీపీ వెలుగుబంటి సత్య వరప్రసాద్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు ఆకుల వీర్రాజు వెలుగుబంటి సత్య వరప్రసాద్ లు మాట్లాడుతూ దేశం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన నాయకుల జీవితాలను మహనీయులు గాంధీ శాస్త్రి లు అన్నారు అటువంటి మహానేతలను మనమంతా ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. అనంతరం వీరవరం గ్రామానికి చెందిన మాజీ నేవీ కమొడర్ ఆదిమూలం చిన వెర్రియ్య, కడియం గ్రామానికి చెందిన ప్రొఫెసర్ బైరిశెట్టి ఏడుకొండలు, రైతు నాయకుడు ఆకుల పెదకాపులను వేద పండితుల ఆశీర్వాదంతో పూలమాలలు వేసి శాలువా మేమోంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బత్తుల రాము, వెలుగుబంటి నాని, ఆకుల శ్రీధర్, గుత్తుల హరిప్రసాద్, నాగులపల్లి వీరబాబు, తోరాటి వసంతరావు, డాక్టర్ నీలకంఠం, ఉంగరాల వీరభద్రరావు బోరుసు సుబ్రమణ్యం గారపాటి తాతబ్బాయి, డాక్టర్ కస్తూరిదేవి, చిలుకూరి నాగేశ్వరరావు, గ్రీన్ ల్యాండ్ బాబి, చిక్కాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# కరువు మండలాల సమగ్ర నివేదికను సమర్పించాలి

## - రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా

**పుట్టపర్తి, అక్టోబర్ 4, జన** సమర్పించాలని రాష్ట్ర ప్రత్యేక ప్రధాన శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లతో ఆదేశాలు జారీ చేశారు.పుట్టపర్తి జిల్లా కలెక్ట కలెక్టర్ అభిషేక్ కుమార్ పాల్గొన్నారు.ఈ సమీక్షిస్తూ రాష్ట్రంలోని జిల్లాల వారీగా లోటు వేసుకోలేక పోయిన మండలాల్లో నుండి కరు



ద్వారా ప్రతిపాదనలు సమర్పించ వలసిందిగా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.జిల్లా వ్యవసాయ అభివృద్ధి అధికారి వై వి సుబ్బారావు,సిపిఓ విజయకుమార్,పద్మమ్మ,ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, ఏపీ ఎంఐపీ పిడి సుదర్శన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ మల్లికార్జున, భూగర్భ జల అధికారి మల్లికార్జునరావు, హెచ్ ఎన్ ఎస్ ఎస్ డి ఈ ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయం సమస్యను పరిష్కరించండి

## – జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ కు వినతి

**పుట్టపర్తి, అక్టోబర్ 04, జనస్వరం :** ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి నందు విద్యుత్ అంతరాయం సమస్య ఎక్కువగా ఉండటం వల్ల దాదాపు 144 దేశాల నుంచి వచ్చిన సత్యసాయి భక్తులు విద్యుత్ అంతరాయంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను సత్వరం



పరిష్కరించాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కి శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ మరియు గ్రీన్ భారత్ ఫౌండేషన్ చైర్మన్ శంకర్ నారాయణ తదితర నాయకులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు.ఈ సమస్యకు సత్వర పరిష్కారం చూపాలని వారు కలెక్టర్ ని కోరారు.

# పిచ్చిమొక్కలు తొలగింపు

**భైంసా అక్టోబర్ 4 జనస్వరం :** దేగాం గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉన్న మురుగు కాలువలో పేరుకుపోయిన పిచ్చిమొక్కలు ముళ్లపొదలు పంచాయితీ కార్యదర్శి భోజన్న గ్రామ పంచాయతీ కార్మికులతో తొలగించారు. మురికి కాలువలో ప్లాస్టిక్ కవర్లు, ఇంట్లో



మిగిలిపోయిన అన్నం కూరగాయలు, మురికి కాలువలో వేయడంతో దోమలు సంఖ్య పెరిగి వ్యాధులకు దారితీస్తుందని కార్యదర్శి పేర్కొన్నారు. దుర్వాసనతో కలని ప్రజలకు ఇబ్బందులు పడతారని చెత్త ట్రాక్టర్ వచ్చినపుడు ఇంట్లో ఉన్న చెత్త ట్రాక్టర్ లో వేయాలని అన్నారు. ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం ఉంచుకోవాలని సూచించారు. నల్లలకు వస్తున్న మంచి నీళ్ళు వృధా చేయకూడ అవసరం ఉన్నత వరకే ఉపయోగించాలని కోరారు. మురికి కాలువలో చెత్త వేసిన వాళ్లకు శాఖ పరమైన జరిమానా వేయాల్సిన ఉంటుందని, పరిశుభ్రత పాటించాలాని పేర్కొన్నారు.

# పిడుగు పడి ఆవు కోడెదూడ మృతి



**సింహాద్రిపురం అక్టోబర్ 4 (జనస్వరం) :** పిడుగుపాటుతో ఆవు కోడెదూడ మృతి చెందిన సంఘటన సింహాద్రిపురం మండలంలోని బి చెర్లోపల్లె గ్రామంలో చోటుచేసుకుంది. బి చెర్లోపల్లి గ్రామానికి చెందిన అన్నవరం సతీష్ కుమార్ రెడ్డి ఆవును కోడెదూడను పొలం వద్ద మేపుతూ ఉన్నాడు. శుక్రవారం సాయంత్రం వర్షం పడుతున్న సమయంలో ఇంటికి తిరిగి వస్తుండగా పిడుగు పాటుకు ఆవు కోడెదూడ మృతి చెందింది. ఈ సందర్భంగా రైతు సతీష్ రెడ్డి మాట్లాడుతూ సుమారు రూ రెండు లక్షల రూపాయలు విలువచేసే ఆవు కోడెదూడ పిడుగు పడి మరణించడం వల్ల తనకు తీవ్ర నష్టం సంభవించిందని బోరున విలపించాడు. ప్రభుత్వం తరపున సతీష్ రెడ్డిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గాయత్రీ దేవి అలంకరణలో భ్రమరాంబ అమ్మవారు



**పెదకాకాని అక్టోబర్ 4 (జనస్వరం) :** దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో రెండవ రోజైన శుక్రవారం భ్రమరాంబ అమ్మవారు గాయత్రీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు శుక్రవారం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పి.వి.ఎ ప్రసాద్ విజయవాడ వారిచే భక్తి రంజని,హరికథ కాలక్షేపం, కూచిపూడి నృత్యాలు భక్తులను ఆహ్లాదపరిచాయి. ఆలయానికి విచేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు ఉపకమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి గోగినేని లీలా కుమార్ తెలియజేశారు

# నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించండి

## నారా లోకేష్ కి విన్నవించిన మండల సీనియర్ నాయకులు



**అమడగూరు, అక్టోబర్ 04, జనస్వరం :** ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ని స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పలు రాజకీయ అంశాలపై చర్చించి,నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని అమడగూరు మండలం తెలుగుదేశం పార్టీ మాజీ జడ్పీటీసీ,జిల్లా రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి కోరారు.సార్వత్రిక ఎన్నికలలో కృషి చేసినందుకు లోకేష్ బాబు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో టీ.యన్.యస్. యఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులునాయుడు,మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ,తెలుగు యువత నాయకులు నాగేంద్ర రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు చంద్రమోహన్,టీ.యన్.టీ.యూ.సీ నాయకులు స్టూడెయో మూర్తి,ఐ. టీడీపీ అధ్యక్షులు అంగజాల శ్రీనివాసులు,తెదేపా సీనియర్ నాయకులు అదెప్ప,తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం

## - వినుత కోటా, చంద్రబాబు కోటా



**రేణిగుంట, అక్టోబర్4 (జనస్వరం) :** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించడానికి విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు రేణిగుంట విమానాశ్రయం నందు ఘన స్వాగతం పలికిన శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా, చంద్రబాబు కోటా ముఖ్యమంత్రి కు హస్తకళలు కొండపల్లి బొమ్మతో చేసిన శ్రీ. వేంకటేశ్వర స్వామి వారి విగ్రహాన్ని అందించారు.

# ముఖ్యమంత్రిని కలిసిన జాతీయ ఉపాధ్యాయులు



**కడియం, ఆక్టోబర్ 4 ( జనస్వరం) :** జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు ఆ సంఘ గౌరవ అధ్యక్షులు చిలుకూరి శ్రీనివాసరావు నేతృతంలో అమరావతి సెక్రటేరియట్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిశారు. గత టిడిపి ప్రభుత్వంలో జాతీయ అవార్డు గ్రహీతలకు ఒక ఏడాది సర్వీస్ పెంచడంతోపాటు, బదిలీల్లో 10 పాయింట్లు ఇచ్చేవారని ప్రభుత్వ మారిన తర్వాత ఈ ప్రోత్సకాలను రద్దు చేశారని ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రికి విన్నవించారు. అనంతరం సచివాలయంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని కూడా కలిసి వినతిపత్రం సమర్పించారు. పలు రాష్ట్రాల్లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులకు పదోన్నతులు, వివిధ బాధ్యత కలిగిన కమిటీల్లో సభ్యులుగా నియమించడం, ఎగ్జిక్యూటివ్ కోటాలో పీహెచ్డీ ప్రవేశాలు, అదనపు ఇంక్రిమెంట్లు వంటి ప్రోత్సాహకాలు అందజేస్తున్నాయని వారి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని శ్రీనివాసరావు తెలిపారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల సంఘం అధ్యక్షులు కైతేపల్లి దాసు, ప్రధాన కార్యదర్శి రామ్మోహన్రావు, ఉపాధ్యక్షులు ఎర్రా చక్రవర్తి, కార్యదర్శి కొణతాల పణి భూషణ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# తమ్మిరెడ్డి శివశంకర్ కు అనూష శుభాకాంక్షలు



**విజయవాడ, అక్టోబర్ 4 (జనస్వరం) :** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ శుక్రవారం రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ (APMSME DC) గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకురాలు, 42వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష శివశంకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ విజయవాడ అర్బన్ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్, విజయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే సత్యసాయి జిల్లాను అగ్రపథాన్ని నిలబెడదాం

## - మంత్రి సవితమ్మ

**పుట్టపర్తి అక్టోబర్ 04, జనస్వరం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయటమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట బి.సి.సంక్షేమం మరియు చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ తెలిపారు.శుక్రవారం పుట్టపర్తి లోని సాయి ఆరామం లో జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వర్ణాంధ్ర @ 2024 విజన్ ప్రణాళిక రూపకల్పనపై ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పుట్టపర్తి శాసన సభ్యులు పల్లె సింధూర రెడ్డి,కదిరి శాసనసభ్యులు కందికుంట ప్రసాద్,జిల్లా అధికారులు,పలువురు రాజకీయవేత్తలు స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. తొలుత ఆంధ్రప్రదేశ్ విజన్ 2047 పై ప్రణాళిక రూపకల్పనపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ శాఖల అధికారులు సాధిస్తున్న ప్రగతి అంశాలను వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాన లక్ష్యమని తెలిపారు.అందువల్ల ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జిల్లా విజన్ ప్లాన్ ను రూపకల్పన చేసి రానున్న 5 సంవత్సరాల లో జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేసే విధంగా ఆయా ప్రభుత్వ శాఖలు కృషి చేయాలని కోరారు.ప్రపంచ చిత్రపటంలో పుట్టపర్తి జిల్లాకు మంచి గుర్తింపు ఉందని,జిల్లాలో అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు పాటుపడాలన్నారు.పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి సింధూర రెడ్డి మాట్లాడుతూ అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని అన్నారు.జిల్లాతో పాటు రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెంద దిశగా కొత్త టెక్నాలజీని అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 20 47 ప్రణాళికను రూపొందించాలన్నారు. జిల్లా అభివృద్ధికి అన్ని విధాల సహకారాలు అందిస్తామని పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధికి తాను కూడా కొన్ని ప్రతిపాదనలో ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ మాట్లాడుతూ విజన్ ఉన్న గొప్ప ప్రజానాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు.గతంలో ముందస్తు ఆలోచనలతో ఈ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యంగా ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కు తుందన్నారు.రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా 2047 నాటి ఆంధ్రప్రదేశ్ కోసం విజన్,ఆర్థికాభివృద్ధికి కీలకరంగాలు జీవన ప్రమాణాల పెంపు,సుస్థిర పర్యావరణ అనుకూల వృద్ధి,భవిష్యత్ నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాలు,పాలన మెరుగు పరచడం,మహిళా సాధికారత,రైతులు,బలహీన వర్గాల ఆకాంక్షలు తదితర అంశాలపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూర దృష్టితో విజన్ ఆంధ్ర @2047 తీసుకురావడం జరిగిందన్నారు.ప్రతి జిల్లాలోని కీలక రంగాలపైన దృష్టి సారించి జిల్లా అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జిల్లా విజన్ ప్లాన్ రూపకల్పన చేసుకుని.. రానున్న ఐదు సంవత్సరాల (2024-25 నుండి 2028-29)లో జిల్లాను అన్ని అభివృద్ధి చేసే విధంగా ఆయా శాఖలు మండల మండలన స్థాయిలో విజన్ ప్లాన్ కోసం ప్రణాళికలు రూపొందించుకుని..లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ముఖ్యంగా ప్రభుత్వ శాఖ అధికారులు ఏడాదికి 15% వృద్ధిరేటును నిర్దేశించు కోవాలన్నారు.వ్యవసాయం,ఉద్యాన పంటలు,పారిశ్రామిక వాడల అభివృద్ధి,టూరిజం తదితర అంశాలపై




దృష్టిని సాధించాలన్నారు.జిల్లాను అన్ని విధాల ప్రగతి పథంలో నడిపించేందుకు నిర్దేశించుకున్న లక్ష సాధన కోసం ప్రతి ఒక్కరూ సమన్వయ సహకారాలతో పనిచేయాలన్నారు.జిల్లా విజన్ ప్రణాళికలో ప్రజలు,విద్యార్థులు, యువత భాగస్వామ్యం కావాలని కలెక్టర్ కోరారు.అనంతరం సమావేశానికి హాజరైన ధర్మవరం చెందిన లక్ష్మీనారాయణ రెడ్డి అనే రైతు,ధర్మవరం కు చెందిన చేనేత వారు రవిశంకర్ ప్రసాద్,పట్టు చీరల వ్యాపారస్తుల సంఘ మాజీ అధ్యక్షుడు పార్థసారథి,రాంప్రసాద్,భానుజా, పకృతి వ్యవసాయం సంబంధించిన రైతులు,ఇండస్ట్రియల్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.వారి వారి సలహాలు సూచనలు జిల్లా కలెక్టర్ వారికి తెలియ జేశారు.వ్యవసాయ అనుబంధ రంగాల,మరియు పారిశ్రామిక రంగానికి సంబంధించిన,అధికారులు పవర్ ప్రజెంటేషన్ కార్యక్రమం ద్వారా నివేదికలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖలు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఇసుక రీచ్ ను ఏర్పాటు చేయాలి

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముట్టడి

**తనకల్లు అక్టోబర్ 4 జనస్వరం :** ఉచిత ఇసుక హామీ అమలపై సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తనకల్లు మండలంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద భవన నిర్మాణ కార్మికుల సంఘం మరియు సిఐటియు మరియు రైతు సంఘం ఆధ్వర్యంలో నినాదాలు చేస్తూ విఆర్ఓ వేమనారాయణ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వస్తే ఉచితంగా ఇసుక ఇస్తామని హామీని వెంటనే అమలు చేయాలని కార్మిక సంక్షేమ బోర్డు ను పునర్ధరించి కార్మికులకు ఉపాధి కల్పించాలని పెండింగ్ లో ఉన్న క్లైమ్ ను పరిష్కరించాలని కార్మికులకు ఇతర రాష్ట్రాల వలసల ఆపాలని కార్మికుల కు గుర్తింపు కార్డు ఇవ్వాలని నియోజకవర్గానికి ఒక ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్



చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కౌన్సిల్ సభ్యులు ఒంటెద్దు వేమన్న భవన నిర్మాణ కార్మికులు శ్రీనివాసులు కమిటీ సభ్యులు ఎస్వీ రమణ సిపిఎం మండల కార్యదర్శి ఎం శివన్న తదితరులు పాల్గొన్నారు

# గృహ నిర్మాణాలను పూర్తి చేయాలి



**గూడెం కొత్తవీధి, అక్టోబర్ 4 జనస్వరం :** మండలంలోని దుప్పులవాడ పంచాయతీ గుండ్ర బైలు గ్రామంలో స్థానిక సర్పంచ్ కేలేబు కుమారి, గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు ఆధ్వర్యంలో పీఎం జన్ మన్ గృహ లబ్ధిదారులకు గృహ నిర్మాణానికి సంబంధించి అవగాహన కల్పించారు. అలాగే గృహ నిర్మాణానికి సంబంధించి తగు సూచనలు సలహాలు చేసి మార్కింగ్ ఇవ్వటం జరిగింది. అనంతరం వారు లబ్ధిదారులతో మాట్లాడుతూ పీఎం జాన్ మాన్ గృహ నిర్మాణాలకు నిర్మాణాలు జరిగిన వెంటనే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేలేబి కుమారి, గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు, వర్క్ ఇన్స్పెక్టర్ పి చిట్టి పడాల్, గ్రామ పెద్దలు కె. భగత్రం, కె రాజ్ కుమార్, కే. జలంధర్, వి రామదాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

**రేణిగుంట, అక్టోబర్4 (జనస్వరం) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేటి శుక్రవారం సాయంత్రం తిరుమల శ్రీవారి వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు 2024 సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున తిరుమల శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించుటకు మరియు వకుళ మాత కొత్త సెంట్రల్ కిచెన్ ప్రారంభోత్సవం తదితర కార్యక్రమాల్లో పాల్గొనుటకు తిరుమల తిరుపతి రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం సాయంత్రం 4.45 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం లభించింది. అనంతపురం రేంజ్ డీఐజీ షిమోషి బాచ్ పాయ్, జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ , ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ ఎన్. మౌర్య, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డి ఆర్ ఓ పెంచల్ కిషోర్, ఎమ్మెల్యే లు నగరి భాను ప్రకాష్, చిత్తూరు గురజాల జగన్మోహన్, జిడి నెల్లూరు థామస్, పలమనేరు ఎన్. అమర్నాథ్ రెడ్డి, తిరుపతి ఆరని శ్రీనివాసులు, శ్రీకాళహస్తి



బొజ్జల సుధీర్ రెడ్డి, మాజీ మంత్రి పనబాక లక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు వెలగపల్లి వర ప్రసాద్, సుగుణమ్మ, ప్రోటోకాల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రశేఖర్ నాయుడు తదితర అధికారులు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి కిస్వాగతం పలికిన వారిలో ఉన్నారు.ముఖ్యమంత్రికి విమానాశ్రయం వెలుపల కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున జై చంద్రబాబు అని హర్ష ధ్వానాలతో స్వాగతం పలకగా





అందరినీ ముఖ్యమంత్రి ఆప్యాయంగా పలకరిస్తూ అర్జీ దారుల నుండి అర్జీలు తీసుకున్నారు.అనంతరం ముఖ్యమంత్రి సాయంత్రం 05.06 గం.లకు రోడ్డు మార్గాన తిరుమలకు బయల్దేరి వెళ్ళారు.

# యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ 57వ వ్యవస్థాపక దినోత్సవం

**పులివెందుల అక్టోబర్4 ( జనస్వరం ) :** యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (UCIL) తన 57వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఈరోజు జాదుగూడ, తుర్మిడి, తుమ్మలపల్లె మరియు ఇతర యూనిట్లలోని ప్రధాన కార్యాలయంలో ఘనంగా జరుపుకుంది. ఈ కార్యక్రమంలో మైనింగ్ మరియు మిల్లు నుండి ప్రముఖులు, ఉద్యోగులు మరియు ప్రతినిధులు పాల్గొన్నారు, ఇది కార్పొరేషన్ యొక్క ప్రయాణం మరియు భారతదేశం యొక్క అణుశక్తి ల్యాండ్స్కేప్లో దాని కీలక పాత్రను ప్రతిబింబిస్తుంది. సంస్థ యొక్క అన్ని ప్రధాన భవనాలు రంగురంగుల లైట్లతో వెలిగించబడ్డాయి. ఉద్యోగులందరికీ స్వీట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అక్టోబరు 4, 1967న స్థాపించబడిన UCIL దేశం యొక్క అణు విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన యురేనియం యొక్క అన్వేషణ మరియు ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించింది. గత ఐదు దశాబ్దాలుగా, కంపెనీ భారతదేశ ఇంధన భద్రతకు మాత్రమే కాకుండా స్థిరమైన పద్ధతులు మరియు సమాజ అభివృద్ధిపై దృష్టి సారించింది. వేడుకల సందర్భంగా, UCIL యొక్క మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ సంతోష్ కుమార్ సత్పతి, డైరెక్టర్ (టెక్నికల్) మనోజ్ కుమార్ మరియు GM(ES) శ్రీ M.S.రావు, కార్పొరేషన్ యొక్క విజయాలు మరియు భవిష్యత్తు కార్యక్రమాలను హైలైట్ చేస్తూ కీలక ప్రసంగం చేశారు. "మేము మా చరిత్రను ప్రతిబింబిస్తూ, పర్యావరణ సుస్థిరత మరియు సమాజ సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ మా కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి కూడా మేము ఎదురుచూస్తున్నాము. బాధ్యతాయుతమైన మైనింగ్ పద్ధతుల పట్ల మా నిబద్ధత మేము మా కార్యకలాపాలను విస్తరిస్తున్నప్పుడు మాకు మార్గదర్శకంగా కొనసాగుతుంది," అని రావు పేర్కొన్నారు. UCIL తుమ్మలపల్లె యూనిట్లో వేదికపై ప్రముఖులచే దీపం వెలిగించడం. ఈ ఈవెంట్ UCIL యొక్క వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించే ఈవెంట్ల శ్రేణిని కలిగి ఉంది, మైనింగ్ టెక్నాలజీలో పురోగతి, చుట్టుపక్కల కమ్యూనిటీలలో పునరావాస ప్రయత్నాలు మరియు పర్యావరణ ప్రభావాన్ని తగ్గించే కార్యక్రమాలు ఉన్నాయి. తుమ్మలపల్లె యూనిట్లో యూసీఐఎల్ ఉద్యోగులు సేఫ్టీ స్కిట్ ఆడారు. గ్రీన్ మైనింగ్ టెక్నాలజీలను అవలంబించడం తన లక్ష్యాన్ని నొక్కి చెబుతూ, పరిశోధన మరియు అభివృద్ధిలో కంపెనీ గణనీయంగా పెట్టుబడి పెట్టింది. విపిన్ కుమార్ శర్మ యాంకరింగ్ చేశారు. ముఖ్యంగా, ఈ ప్రాంతంలోని యువతకు సాధికారత కల్పించే లక్ష్యంతో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు UCIL స్థానిక విద్యా సంస్థలతో భాగస్వామ్యం కలిగి ఉంది. "మా శిక్షణా కార్యక్రమాలు ఉద్యోగ అవకాశాలను సృష్టించడానికి మరియు స్థానిక నివాసితుల నైపుణ్యాన్ని పెంచడానికి రూపొందించబడ్డాయి" అని సుమన్ సర్కార్, DGM(మిల్) మరియు కిషోర్ భగత్ తెలిపారు. సంస్థ యొక్క విజయానికి గత 25 సంవత్సరాల నుండి తమ సేవలను అందించినందుకు అత్యుత్తమ ఉద్యోగులను గుర్తిస్తూ తుమ్మలపల్లె




యూనిట్లో జరిగిన అవార్డుల వేడుకతో వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ముగిశాయి; సోంజోయ్ ఛటర్జీ, N.V.రెడ్డి, Y.చంద్ర శేఖర్, K.V.మోహన్ రెడ్డి, P.భద్రదాస్, NVVS బాబు, రాంబాబు B., M.G.సురేష్ కుమార్, K.S.V.సుబ్బారావు మరియు నిపేంద్ర కుమార్ సింగ్. ఈ సంఘటన UCIL యొక్క శ్రేష్ఠత సంస్కృతికి మరియు ప్రేరేపిత శ్రామిక శక్తిని పెంపొందించడానికి దాని అంకితభావానికి నిదర్శనం. సీనియర్ అధికారులు కేక్ కట్ చేశారు. UCIL తన తదుపరి అధ్యాయంలోకి అడుగుపెడుతున్నప్పుడు, జాతీయ ఇంధన మిశ్రమంలో అణుశక్తి వాటాను పెంచాలనే ప్రభుత్వ దృష్టికి అనుగుణంగా భారతదేశ ఇంధన పరివర్తనలో కార్పొరేషన్ కీలక పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉంది. ఆవిష్కరణ, సుస్థిరత మరియు సమాజ నిశ్చితార్థంపై దృష్టి సారించడంతో, UCIL బాధ్యతాయుతమైన యురేనియం తవ్వకం మరియు ఉత్పత్తిలో మార్గనిర్దేశం చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

Owned by : Sake Naresh (Chairman) - 9642067900, Managed by : Jammu Sai Kalyan (Managing Director) - 7013030690, Mahendra (Sub editor) - 9866140211
REGD NO :APTEL 16144, Mail Id : janaswaramnews@gmail.com Dr.no : 9-35-4A, Illipilli Narasimha Rao Street, Opp KBN College, Kothapeta, Vijayawada - 520001.

# ప్రజల విశ్వాసాన్ని పొందండి - డాక్టర్లకు కలెక్టర్ హితవు

**పాడేరు, జీకే వీధి అక్టోబర్ 04 జనస్వరం :** ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు ప్రజల విశ్వాసాన్ని పొందాలని, జాతీయ నాణ్యతా ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ హితవు పలికారు. శుక్రవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో జిల్లాలోని 18 ఆసుపత్రులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ సర్టిఫికేట్లను కలెక్టర్ సంబంధిత డాక్టర్లకు అందజేశారు. జాతీయ నాణ్యత హామీ ప్రమాణాలు, ప్రభుత్వ ఆసుపత్రుల విశ్వసనీయతను పెంచడం, మంచి పనితీరు సౌకర్యాలను గుర్తించడం కోసం ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈ ధృవపత్రాలను జారీ చేసిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్ క్యూ ఏ ఎస్ ప్రమాణాలు, ప్రజారోగ్య సదుపాయాలకు, గ్లోబల్ బెస్ట్ ప్రాక్టీస్‌లకు అనుగుణంగా రోగులకు, ఆరోగ్య సంరక్షణ ప్రదాతలకు నాణ్యమైన సేవలు అందించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. జిల్లా పరిధిలో మూడు (అరుకు, చింతపల్లి, కూనవరం), ప్రాంతీయ ఆసుపత్రులకు ఏడు (ఇందుకూరుపేట, తాజంగి, సప్పర్ల, పీడతమామిడి, జి.మాడుగుల, ఎల్లవరం, లాగరాయి), ప్రాథమిక ఆసుపత్రులకు ఆరు (మూసిరిమల్లి, గుట్టులపుట్టు, అడుగులపుట్టు, కొత్త పాడేరు, నెల్లూపూడి, చింతూరు, రెండు హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ యొక్క అత్యుత్తమ సేవలను గుర్తించి సంబంధిత వైద్యాధికారులకు మరియు కమ్యూనిటీ హెల్త్ సిబ్బందికి జిల్లా కలెక్టర్ గారు ప్రశంసా పాత్రలను అందించి అభినందించారు. ఈ కార్యాక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ గౌడ్, ఐ.టి.డి.ఎ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, డిఆర్ఓ, బి. పద్మావతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ



అధికారి డా. జమాల్ భాషా, ఎన్ క్వాస్ వైద్యాధికారులు గుర్తింపు పొందిన ఆసుపత్రుల వైద్యాధికారులు, తదితరులు పాల్గున్నారు.

# చీరాల అభివృద్ధిలో మున్సిపల్ డి.ఇ. ఏసయ్య పాత్ర కీలకం



**చీరాల, అక్టోబర్ 04, జనస్వరం :** చీరాల పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంలోనూ,మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులను చేపట్టడంలోనూ, మున్సిపల్ డి.ఇ.ఏసయ్య కీలక పాత్ర పోషించారనటంలో, ఏమాత్రం అతిశయోక్తి లేదని, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలుదాసు రామకృష్ణ అన్నారు. చీరాల ఎన్.ఆ ర్. అండ్ పి.ఎం.హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, బదిలీపై ఒంగోలు వెళుతు న్న మున్సిపల్ డి.ఇ.ఏసయ్యని, హైస్కూల్ గ్రౌండ్స్ నందు, అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు పోలుదాసు రామ కృష్ణ, ఇతర సభ్యులు మాట్లాడుతూ, చీరాలలో హైస్కూల్ గ్రౌండ్స్ నందు, పురుషులకు, మహిళలకు జిమ్, పార్కు, చిల్డ్రన్స్ పార్కు, అంబేద్కర్ , కొణిజేటి రోశయ్య విగ్రహాల ఏర్పాటు, కోర్టు వద్ద కుందేరుకి ఫెన్సింగ్, నాడు - నేడు కింద స్కూల్స్ ని, స్థానిక శాసనసభ్యుల సహకారంతో, పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ఘనత డి.ఇ.ఏసయ్య కే దక్కుతుందని, అభినందించారు. కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ళ గురు ప్రసాద్, గుద్దంటి రమేష్, డి. వి.సురేష్, నారాయణమూర్తి, వీరాంజనేయులు, గుర్రం బది రి, తిరుపతిరావు, చింతా రమే ష్, దరియా సాహెబ్, రామదాసు, బాల గంగాధరరావు, రవి, చంద్ర, మోహనరావు, వెంకటేశ్వర్లు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నిధులతో గ్రావెల్ రోడ్డు నిర్మాణం

**చింతపల్లి అక్టోబర్ 4 జనస్వరం :** మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో రెండు కిలోమీటర్ల గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నవరం సర్పంచ్ పాంగి సన్యాసిరావు అన్నారు. గురువారం నాడు అన్నవరం చేతుడి వీధి కాలనీ నుండి అన్నవరం పాత వీధిని కలుపుతూ లింకు రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం చేపట్టడం వలన సోమవరం, అన్నవరం పాతవీధి గ్రామాల మీదుగా చేతుడు వీధి కాలనీకి రాకపోకలకు సులభతరంగా ఉంటుందని అన్నారు. రెండు లక్షల వ్యయంతో స్థానిక ప్రజల సౌకర్యార్థం ఈ రహదారి నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కొర్ర సూరిబాబు, తెదేపా సీనియర్ నాయకుడు వెలుసూరి సోమయ్య, వి మంజు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీశైల మల్లికార్జునునికి చీరాల ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**చీరాల, అక్టోబర్ 04, జనస్వరం :** శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారిని, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య కుటుంబ సభ్యులతో కలిసి, దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, ధర్మపత్ని బాలకొండమ్మ, తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్, ధర్మపత్ని స్పందన తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత చీరాల ఎమ్మెల్యే కొండయ్య, ఆయన కుటుంబ సభ్యులకు, అర్చక, వేద పండితులు ఆలయ మర్యాదలతో, ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేదమంత్రాలతో ఆశీర్వదించి, మర్యాదపూర్వకంగా సన్మానించారు.



# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది



**చీరాల, అక్టోబర్ 04, జనస్వరం :** ప్రజాసంక్షేమమే లక్ష్యంగా, రాష్ట్రాభివృద్ధియే ధ్యేయంగా, కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు అన్నారు. వాసవీ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మద్దు కేదార్నాధ్, నూతనంగా ప్రారంభించిన, లక్ష్మీ జ్యూయలర్స్ షాపు ప్రారంభోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు, అనుక్షణం రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి, అహర్నిశలు శ్రమిస్తున్నారని, వారి ఆశయాలకను గుణంగా, చీరాల ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య నియోజకవర్గం అభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో షేక్ యాసిన్, కేదార్నాధ్, ప్రసాద్, బాజీ తదితరులు పాల్గొన్నారు.

# చెక్ డ్యామ్ కాలువకు మరమ్మతు చేయించండి

**- 500 ఎకరాల సాగు భూమిలో పొట్టు దశలో ఉన్న పంటకు నీటిని అందించండి.**

**- అన్నవరం, తమ్మంగుల పంచాయతీ గ్రామాల ప్రజలు వేడుకోలు.**

**చింతపల్లి అక్టోబర్ 4 జనస్వరం:** సుమారు 500 ఎకరాల సాగు భూమిలో పొట్టు దశలో ఉన్న పంటకు చెక్ డాం నుంచి కాలువ ద్వారా సక్రమంగా నీటి సదుపాయం కల్పించాలని అన్నవరం తమ్ముంగుల పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తమ్మంగుల పంచాయతీలోని దొంగలొయ్య గ్రామ సమీపంలో ఉన్న చెక్ డాం నుంచి వచ్చే సాగునీరుతో దొంగలొయ్య గ్రామంతో పాటు అన్నవరం పంచాయతీలోని కట్టు బంధ, అన్నవరం గ్రామాల రైతుల భూములకు సాగునీరు అందేదని, కాగా ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా చెక్ డాం నుంచి కాలువల ద్వారా వచ్చే సాగునీరు మధ్యలో కొండ చరియలు విరిగిపడడంతో దిగువ ప్రాంతాలలో ఉన్న కట్టు బంధ, దొంగలొయ్య గ్రామస్తులు సాగు చేసుకుంటున్న భూములకు నీరు అందడం లేదని వాపోయారు. ఇదే విషయమై ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని అన్నవరం సర్పంచ్ పాంగి సన్యాసిరావు ఆధ్వర్యంలో స్పందనలో కలిసి వినతిపత్రం సమర్పించామని పేర్కొన్నారు. సుమారు 500 ఎకరాల మాగాని పొట్టు దశలో ఉందని ఇలాంటి దశలో పొలాలకు సాగునీరు అందకపోతే తాము తీవ్రంగా నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక సర్పంచ్ సన్యాసిరావు మాట్లాడుతూ దొంగలొయ్య చెక్ డాం నుంచి సుమారు మూడు కిలోమీటర్ల మేర కాలువ ఉందని, దాని ద్వారా వచ్చే నీటితోనే దిగువ ప్రాంతాలలో గ్రామాలు వ్యవసాయం చేసుకుంటున్నాయని, కాగా ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కొండ చరియలు విరిగిపడి పలుచోట్ల కాలువ మూసుకుపోయిందని దీంతో దిగువ ప్రాంతాలకు వెళ్లాల్సిన సాగునీరు వృధా అయిపోతుందని తెలిపారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి కాలువ మరమ్మతు పనులు



చేపట్టి దిగువ ప్రాంతాలకు కాలువ ద్వారా సాగునీరు సక్రమంగా వెళ్లే విధంగా చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీ పరిధి గ్రామాల రైతులు పాల్గొన్నారు.





# బెజవాడ దుర్గమ్మ సేవలో పంచకర్ల సందీప్



**విజయవాడ, అక్టోబర్ 4 (జనస్వరం) :** దసరా మహోత్సవాల సందర్భంగా నగరం అంత సందడి వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ ఇన్చార్జి పంచకర్ల సందీప్ శుక్రవారం అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వేదపండితులు ఆశీర్వచనాలు అందజేశారు. అయన మాట్లాడుతూ దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని తెలియజేశారు. ఇంద్రకీలాద్రిపై భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు ఘనంగా చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్ దంపతుల సైతం హాజరైయ్యారు.

# సీఎం సహాయ నిధికి రు.50 లక్షల భారీ విరాళం




**నంద్యాల అక్టోబర్ 4 జనస్వరం :** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన వరద బాధితులను ఆదుకునేందుకు జిల్లా లోని పొదుపు లక్ష్మి మహిళలు ముందుకు వచ్చారని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్లోని సెంటనరీ హాలులో స్వర్ణాంధ్ర@2047 జిల్లా దార్శనిక పత్ర రూపకల్పనలో భాగంగా జిల్లాలోని పొదుపు లక్ష్మి మహిళలు 50 లక్షలు జమ చేసి చేసిన మొత్తంలో మొదటి దఫా 20 లక్షల రూపాయలను శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేశారన్నారు. జిల్లాలోని అన్ని మండలాలలోని పొదుపు లక్ష్మి మహిళలందరూ తమ వంతు వితరణగా 50 లక్షల రూపాయల మొత్తాన్ని జమ చేశారన్నారు. ఇందులో భాగంగానే మిగిలిన 30 లక్షల రూపాయలను సీఎం సహాయనిధికి అందజేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. దాతలు ముందుకు వచ్చి వరద బాధితుల ను ఆదుకోవటం సంతోషకరమన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల తీవ్రంగా నష్టపోయిన బాధితులకు జిల్లా తరపున దాతలు ముందుకు వచ్చి ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు ఇస్తున్నారని కలెక్టర్ వెల్లడించారు. ఇప్పటివరకు దాతలు విరాళాలు ఇచ్చిన మొత్తాల కంటే పేదలైన పొదుపు లక్ష్మి మహిళలు మానవతా దృక్పథంతో తమ వంతు వితరణను భారీగా సేకరించి జిల్లా తరపున ముఖ్యమంత్రి సహాయ నిధికి 50 లక్షల రూపాయలను అందజేయడం హర్షనీయమని కలెక్టర్ తెలిపారు.

# నాడు నారా లోకేష్ కు తమ గోడు చెప్పుకున్నారని కక్షగట్టారు

- **భర్తను కోల్పోయిన మహిళను వేధించారు.**
- **నంద్యాల కు చెందిన ఓ మహిళా అమరావతి లో పిర్యాదు.**

**నంద్యాల అక్టోబర్ 4 జనస్వరం :** ఉమ్మడి కూటమి ప్రభుత్వం వచ్చి న తరువాత ప్రజలు సమస్యలు తెలుసు కునేందుకు రాష్ట్ర స్టయిలో గ్రీవెన్స్ ను ఏర్పాటు చేశారు. శుక్రవారం నంద్యాల కు చెందిన కానిస్టేబులైన తన భర్తను ధారుణంగా చంపడంతో.. యువగళం పాదయాత్రలో నేటి మంత్రి నారాలోకేష్ ను నాడు కలిసి తమ గోడు చెప్పుకున్నందుకు.. అప్పటి నాయకులు, పోలీసు అధికారులు తమను ఎస్పీ ఆఫీసుకు పిలిపించి లోకేష్ ను ఎందుకు కలిశారంటూ నిలదీసి తమపై కక్షగట్టి తన భర్తకు రావాల్సిన బెన్ఫిట్స్ రూ. 30 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వ లేదని,స్పెషల్ కేసు కింద పరిగణించి కల్పిస్తామన్న ఉద్యోగం ఇవ్వకుండా అడ్డుకున్నారని,తనకు న్యాయం చేసి ఆదుకోవాలని నంద్యాలకు



చెందిన శ్రావణి నేతల ముందు వాపోయింది.రాష్ట్ర మైనారిటీ సంక్షేమ న్యాయశాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లాశ్రీనివాసరావు, ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డిలు వినతిని స్వీకరించి న్యాయం చేస్తామని మహిళకు నాయం చేస్తా మని భరోసా కల్పించారు. వచ్చిన అర్జీ దారులనుండి వినతులు స్వీకరించారు. కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం వెల్దుర్తికి చెందిన కటక భీబి నేడు గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేస్తూ.. తమకు వారసత్వంగా వచ్చిన భూమిని ఆన్ లైన్ లో తమ పేరుమీద ఎక్కించమని అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడంలేదని.. కావున దయతలచి తమ భూ సమస్యను పరిష్కరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.వీటి తో పాటు కొన్ని జిల్లాల నుంచి వచ్చిన సమస్యలను పరిష్కరించారు. అనంతపురం ప్రకాశం నెల్లూరు చిత్తూరు కడప జిల్లా నుంచి వచ్చిన సమస్యలను కూడా పరిష్కారం చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గ్రీవెన్స్కు వచ్చిన ప్రతి సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిష్కరించాలని ఆదేశించారని ఈ మేరకు అధికారుల అప్రమత్తతగా ఉండి సమస్యలు పరిష్కరించాలని వారి అధికారులను ఆదేశించారు.టీడీపీ పార్టీ కోసం కృషి నామినేటెడ్ పదవులను ఆశిస్తూ.. పెద్దఎత్తున పార్టీ నేతలు.. ఆర్థిక సమస్యలు, సీఎంఆర్ఎఫ్ సాయం కోసం, పింఛన్ల కోసం రాగా.. వీరితో పాటు పలువురు తమ సమస్యలపై పెద్ద ఎత్తున అర్జీలు అందించారు.

# ఉద్యోగ మేళతో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు

**నంద్యాల అక్టోబర్ 4 జనస్వరం :** చదువు కుత్తయ్య సమయానికి విద్యార్థులు ఉద్యోగాల్లో స్థిరపడితే వారి జీవితాలతో పాటు వారి తల్లిదండ్రుల కుటుంబాల్లో కూడా వెలుగులో నిండుతాయని శ్రీ రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారము హైదరాబాదులోని సైనో క్రియేన్ అనే సంస్థ ఆధ్వర్యంలో కెనడా ఇండియాలో టాక్సేషన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు కళాశాలలో చైర్మన్ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన ఇంటర్వ్యూలు నిర్వహించారు. జరిగిన సెలెక్షన్ ఇంటర్వ్యూలలో ప్రాంగణ ఎంపికలో వివిధ ప్రాంతముల నుంచి సుమారు 245 మంది నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు . వచ్చిన వారికి మొదటగా గ్రూప్ డిస్కషన్ ఆ తదుపరి ఆన్లైన్ పరీక్ష నిర్వహించారు. ఉత్తీర్ణులైన వారికి టెక్నికల్ రౌండ్ నిర్వహించడం జరిగినది. ఈ ఉద్యోగమేళా లో ఎంపిక అయిన వారికి అందులో పని చేయుటకు అవకాశం కల్పించామని తెలిపారు. ఎంపికైన వీరికి రు 14,500 రూపాయల వేతనముతో పాటుగా రవాణా సదుపాయం మరియు భోజన వసతి కుడా కల్పించడం జరుగుతున్నదని కంపెని సీనియర్ మేనేజర్ ప్రశాంత్ తెలిపారు. ఇటువంటి ఇంటర్న్‌షిప్ డ్రైవ్ లు మరియు జాబ్ మేళాలు రాబోయే కాలములో మరిన్ని నిర్వహించి మారిన విద్యా విధానమునకు అనుగుణముగా నిరుద్యోగ యువతీ యువకులకు మరియు విద్యార్థులకు ఉద్యోగ అవకాశంలు మరియ ఇంటర్ షిప్ అవకాశం లు కల్పిస్తామని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమములో కంపెని




ప్రతినిధులు డైరెక్టర్లు బచ్చు శ్రీనివాస్,బాబి, వినీత్, హరీష్, కళ్యాణి, క్రాంతి, భావన, సాహితి,మాధురి, కళాశాల ప్రిన్సిపాల్ కేబీవీ సుబ్బయ్య,డైరెక్టర్ హేమంత్ రెడ్డి మేనేజర్ ప్రగతి రెడ్డి , ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ యు వి ఎస్ కుమార్,సంపత్, వివిధ ప్రాంతములనుంచి వచ్చిన విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

# పిఆర్‌టియూ సదస్సు




**కొయ్యూరు అక్టోబర్ 4 జనస్వరం :** అల్లూరి సీతారామరాజు జిల్లా సర్వసభ్య సమావేశం పాడేరులో ఏర్పాటు చేయడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమానికి ఎక్స్ ఎమ్మెల్సీ గాడి శ్రీనివాస నాయుడు, మరియు మూడు జిల్లాల పి ఆర్ టి యు కన్వీనర్ గోపీనాథ్, అలాగే అల్లూరి సీతారామ జిల్లా అధ్యక్షులు యు వి గిరి, అల్లూరి సీతారామరాజు జిల్లా పి ఆర్ టి యు ఉపాధ్యక్షులు టీవీ కాళేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అప్పలరాజు, ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, అలాగే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం, మండల స్థాయి బాడీ ఏర్పాటు చేయడం, అలాగే జిల్లా స్థాయి బాడీ ఏర్పాటు చేయడం, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం మాట్లాడడం జరిగింది, అలాగే పలు సమస్యల మీద మాట్లాడటం జరిగినది, ఈ కార్యక్రమానికిఅన్ని మండలాల పి ఆర్ టి యు నాయకులు పాల్గొనడం జరిగింది, అలాగే కొయ్యూరు మండలం పి ఆర్ టి యు అధ్యక్షులు వేంపాటి తలుపులు, ప్రధాన కార్యదర్శి గోరా పంతులు, పి ఆర్ టి యు అసోసియేట్ ప్రెసిడెంట్ నేతల నారాయణరావు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

# అపరిష్కృత సమస్యలపై దృష్టి సారించాలి - ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

* ప్రజలందరూ మెచ్చేలా కూట మి పాలన
* గ్రామాలకు పూర్వ వైభవం వచ్చేలా అభివృద్ధి
* రోడ్లు, డ్రైన్లు, విద్యుత్, మం చి నీటికి ప్రాధాన్యం
* రెవిన్యూ సమస్యల పరిష్కా రానికి చొరవ

**పర్చూరు, అక్టోబర్ 04, జనస్వరం :** ప్రజల అపరిష్కృత సమస్యలపై దృష్టి సారించి, వాటి పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఆర్ డబ్ల్యూఎస్, రెవిన్యూ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, అనేక సమస్యలు దీర్ఘకాలికంగా, పెండింగ్ లో ఉన్నాయని, గత ఐదేళ్లు వాటి ఊసే లేదని, ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా, అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించి, వాటిని పరిష్కరిం చేందుకు అధికారులు ముందుకు సాగాలన్నారు. ప్రజలందరూ మెచ్చేలా, పాలన సాగించాలని ఆయన సూచించారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి, సమస్యలు లేని రాష్ట్రంగా, పాలన సాగించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గ్రామాలకు పూర్వ వైభవం తీసుకువచ్చేలా, ప్రభుత్వం పనిచేస్తుందన్నా రు. గ్రామాలలో మౌలిక వసతు ల కల్పనకు, పెద్దపీట వేస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధికి, రహదారి సౌకర్యం ప్రధానమని, నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చామన్నారు. గ్రామాలలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధికి శ్రీకారం చుట్టామని తెలిపారు. అత్యవసరమైన కాలనీలలో, ప్రధాన రహదారులకు మొదట విడత నిర్మాణం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఇంటికి మంచినీరు అందించేలా, ప్ర భుత్వం రూపకల్పన చేసింద న్నారు. సురక్షితమైన మంచి నీరు అందించేలా, అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ వ్యవస్థను మెరుగుపరిచేలా, చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రధానంగా విద్యుత్



నూతన స్తంభాలు, లైన్లు వేసేలా ప్రతి పాదనలు చేసినట్లు పేర్కొన్నా రు. రెవిన్యూ యంత్రాంగం అప రిష్కృతంగా ఉన్న సమస్యలపై దృష్టి సారించి, వాటి పరిష్కారా నికి కృషి చేయాలన్నారు. ప్రాధాన్య క్రమంలో రైతాంగ సమ స్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. రైతు లకు ఎలాంటి ఇబ్బందులు లే కుండా, ప్రభుత్వం ప్రత్యేకచర్యలు తీసుకుంటుందన్నారు. ప్రధానంగా సాగునీటి సమస్య లేకుండా, కాలువలు ఆధునికీకరణ, వరద నీటితో పంటలకు నష్టం వాటిల్లకుండా, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు, చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలందరూ మె చ్చేలా పాలన సాగిస్తామన్నా రు. ఈ సందర్భంగా నూతన ఆర్డీవో గ్లోరియా, పలువురు రెవెన్యూ అధికారులు, ఎమ్మెల్యే ఏలూరిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అలాగే పలువురు ఆర్డబ్ల్యూఎస్, ట్రాన్స్ కో అధికారులు ఎమ్మెల్యేని కలిశారు. తొలుత ఎమ్మెల్యే ఏలూరి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆయా సమస్యల పరిష్కారా నికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

# శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలో ఘనంగా ముగిసిన క్లస్టర్ - 7 అంతరాష్ట్ర బాలికల కబడ్డీ, వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు

## ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన హోంమంత్రి వంగలపూడి అనిత



**పాయకరావుపేట,అక్టోబరు 4, జనస్వరం :** శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలో గత మూడు రోజులుగా జరుగుతున్న క్లస్టర్ -7 (ఆంధ్రప్రదేశ్, తెలంగాణా) అంతరాష్ట్ర కబడ్డీ, వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు శుక్రవారం ఘనంగా ముగిసాయి. రెండు తెలుగు రాష్ట్రాల నుండి 100 కి పైగా స్కూల్స్ నుండి సుమారు 1200 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడాస్ఫూర్తిని చాటుకున్నారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ... విద్యార్థులు చదివితేనే తెలివైనవారు కాదు చదవకపోతే తెలివి తక్కువ వారు కాదు. ఏ రంగంలో రాణించినా తెలివైన వారేనని, ఆడ పిల్లలు తలొంచేలా కాకుండా అన్యాయం జరిగినపుడు తిరగబడేలా ఉండాలని, ఆత్మ విశ్వాసం ఆటల ద్వారా పెరుగుతుందని, ఇవి ఉపాధ్యాయులు, కోచ్ లు విద్యార్థులకు నేర్పాలని, చదువు, క్రమశిక్షణ, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సంస్థాగత నైపుణ్యాలు నేర్పే విద్యాలయాలలో శ్రీ ప్రకాష్ ఒకటని తెలిపారు. మూడు రోజుల నుండి సుదూర ప్రాంతాల నుండి గెలుపే లక్ష్యంగా పోటీల్లో ఆడి గెలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. గౌరవ అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎన్ సూర్యారావు మాట్లాడుతూ... చదువుతో పాటు క్రీడలకు ఈ విద్యా సంస్థలు ఇస్తున్న ప్రాధాన్యత వల్లనే ఈ సంవత్సరం ఈ పాఠశాల నుండి సుమారు 100 మందికి పైగా విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికకావడం ఒక ఉదాహరణగా చెప్పవచ్చని, విద్యార్థులు నిత్యం క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ... క్రీడలకు చదువుతో పాటుగా ప్రాధాన్యమిస్తున్న ఈ విద్యార్థినులు మంచి శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం పొందడమే కాకుండా గెలుపు ఓటమిలను సమాన దృష్టితో చూసే ఆలోచనా దృక్పథం వీరు అలవరచుకోవడం ఈ ఆటల పోటీల ద్వారా సాధ్యమవుతుందని, ఈ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు అర్హత పొందుతారని తెలిపారు. అనంతరం శ్రీ



ప్రకాష్ విద్యాసంస్థల అధినేత సిహెచ్ వి కె నరసింహారావు హోం మంత్రి వంగలపూడి అనితను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేసారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మెడల్స్, జ్ఞాపికలను అనిత అందచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి హాజరైన విద్యార్థులు, కోచ్ లు, తల్లిదండ్రులు, తుని , పాయకరావుపేట పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

**విజేతల వివరాలు :**

**కబడ్డీ, అండర్ -/14**

ప్రథమ బహుమతి : శ్రీ ప్రకాష్ విద్యానికేతన్, పాయకరావుపేట అనకాపల్లి జిల్లా - ఆంధ్రప్రదేశ్, ద్వితీయ బహుమతి : న్యూ డైమెన్షన్ హైస్కూల్, భువనగిరి, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ

**అండర్ - 17**

ప్రథమ బహుమతి : హీల్ స్కూల్, నరసింగపాలెం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్, ద్వితీయ బహుమతి : ప్రభోదానంద ప్రశాంతి నికేతన్, కొండాపూర్, మేడ్చల్ జిల్లా, తెలంగాణ

**అండర్ - 19**




ప్రథమ బహుమతి : హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్, ఖమ్మం, ఖమ్మం జిల్లా, తెలంగాణ, ద్వితీయ బహుమతి : ది హార్ట్ ఫుల్ లెర్నింగ్ సెంటర్, హైదరాబాద్ - తెలంగాణ

**వాలీబాల్, అండర్ - 14**

ప్రథమ బహుమతి : సంఘమిత్ర స్కూల్, నిజాంపేట్, కూకట్ పల్లి, మేడ్చల్ జిల్లా, తెలంగాణ, ద్వితీయ బహుమతి : డివిఏ పబ్లిక్ స్కూల్, కూకట్ పల్లి, మేడ్చల్ జిల్లా, తెలంగాణ




**అండర్ - 17**


ప్రథమ బహుమతి : నవనీత పబ్లిక్ స్కూల్, నెల్లూరు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ద్వితీయ బహుమతి : మాంటిస్సోరి ఎలైట్ స్కూల్, అనంతపురం, అనంతపురం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్

**అండర్ - 19**

ప్రథమ బహుమతి : డిపిఎస్ పబ్లిక్ స్కూల్, నాచారం, మేడ్చల్ జిల్లా, తెలంగాణ

ద్వితీయ బహుమతి : అక్షర విద్యాలయ, నెల్లూరు, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

# ఉమ్మడి విశాఖపట్నం జిల్లా డిఆర్డిఏ పిడిగా లక్ష్మీపతి బాధ్యతలు



**పాయకరావుపేట, అక్టోబరు 4, జనస్వరం :** ఉమ్మడి విశాఖపట్నం జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టరుగా బి లక్ష్మీపతి శుక్రవారం తన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. నిబద్ధత, క్రమశిక్షణతో పని చేయడంతో పాటు గతంలో జిల్లా ఆణిముత్యంగా అవార్డు పొందిన లక్ష్మీపతి బాధ్యతలు తీసుకోవడం పట్ల ప్రజా సంకల్ప వేదిక కార్యదర్శి జక్కు నరసింహమూర్తితోపాటూ పలువురు లక్ష్మీపతికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జక్కు నర్సింహ మూర్తి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... గతంలో శ్రీకాకుళంలో జిల్లా పరిషత్ సీఈవోగా పనిచేస్తూ విశాఖపట్నం డిఆర్డిఏ పిడిగా చేస్తూ జిల్లాల పునర్విభజనలో అనకాపల్లి పిడిగా పనిచేసిన కాలంలో మహిళలు అభివృద్ధికి ఎంతో కృషిచేసి రాష్ట్రంలోనే మంచి గుర్తింపు తెచ్చారని, స్త్రీ నిధిలో మార్పులు చేసి మహిళలకు ఎంతో మేలు చేశారన్నారు. జిల్లా కలెక్టర్ కూడా అభినందనలు తెలిపి అవార్డు ఇచ్చారని ఇటువంటి అధికారి ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పిడిగా రావడం జిల్లాలో మహిళా సంఘాలు ఎంతో అభివృద్ధి దిశగా పయనిస్తాయి అని అన్నారు. వీరితోపాటు రాష్ట్ర కార్యదర్శి జక్కు నరసింహ మూర్తి, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు డి సూరిబాబు, పాడేరు అధ్యక్షులు డి ప్రసాద్, అనకాపల్లి కన్వీనర్ ఎం వి రమణ, డి వీరబాబు, ఉమ్మడి విశాఖ జిల్లా మహిళా సంఘాల కన్వీనర్ ఎం రాజారత్నం, ప్రజా సంకల్ప వేదిక (ఆర్ టి ఐ) అనకాపల్లి జిల్లా కార్యదర్శి మోసా ఆనందరావు, నియోజకవర్గ కన్వీనర్ పండు ఆనంద్ కుమార్ తదితరులు అభినందనలు తెలిపారు.


# బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

**కదిరి, అక్టోబర్ 04, జనస్వరం :** కదిరి సమీపంలోని పులగంపల్లి వద్ద జరిగిన రహదారి ప్రమాదంలో గాయపడిన బాధితులను కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పరామర్శించారు.శుక్రవారం ఉదయం వైసీపీ నాయకుడు సాదత్ అలీ ఖాన్ సోదరుడు సమీర్ తో పాటు మరి కొంతమంది రహదారి ప్రమాదానికి గురైన విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే ఘటన స్థలానికి వెళ్లి గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి బాధితులను పరామర్శించారు.









**నాగశెట్టి** అనే కలం పేరు మీద " నాగశెట్టి వెంకట రమణ మూర్తి " గారు హాస్యం, వ్యంగం, రాజకీయం, సినిమా ఇలా విభిన్న రకాలుగా సృజనాత్మకంగా బొమ్మలు వేస్తూ పాఠకుల్ని ఆకట్టుకుంటున్నారు. ఆయన గీసిన బొమ్మల్ని చూసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు అభినందిస్తూ ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

# ఎస్సీ కులగణంకాలతోనే మాదిగ ఉప కులాలకు సామాజిక న్యాయం

## - ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ

**పులివెందుల, అక్టోబర్ 4 (జనస్వరం) :** స్థానిక వైయస్సార్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు తుమ్మలపల్లి సూర్యనారాయణను ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ''ఆంధ్రప్రదేశ్లోని స్వాతంత్రం వచ్చిన నాటి నుండి షెడ్యూల్డ్ కులాలకు 15 శాతం రిజర్వేషన్లు మించలేదు. 1950లో నూతన రాజ్యాంగంలో ఆనాటి జనాభాకు అనుగుణంగా ఇచ్చిన రిజర్వేషన్లు దాదాపు 75 సంవత్సరాలు దాటిన, ఎస్సీ జనాభా పదిరెట్లు పెరిగిన కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లు పెంచలేదు. దేశంలోని రిజర్వేషన్లు ఆయా కులాల జనాభా వారు ఒకే విధంగా లేరు. ఎస్సీ కులాల జనాభా సేకరణ గత ప్రభుత్వాలు నిష్పక్షపాతంగా సర్వే చేయలేదు. ఎస్సీ కులాల జనాభా సేకరణ విషయంలో అక్రమాలు జరిగాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాదిగల జనాభా ఎక్కువ ఉన్నప్పటికీ మాదిగలు తక్కువ ఉన్నట్లు ఒక సామాజిక వర్గానికి చెందిన దళిత అధికారులు ప్రభుత్వాలకు తప్పుడు సమాచారం ఇచ్చారు'' అని ఆవేదన వ్యక్తం చేశారు. ''ఎస్సీలోని 59 కులాలలో జనాభాను సర్వే చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సచివాలయాల్లో కులగణంకాల నమోదు కేంద్రం ఏర్పాటు చేసి ఎస్సీ లోని ఉప కులాల వారు సెల్ఫ్ డిక్లరేషన్ దరఖాస్తు చేసుకోవాలని, వీరి కంటే ముందు మూడు తరాల వారి వివరాలతో కులగణంకాలు కూడా స్పష్టం చేయాలని, అ కుల గణాంకాల డిక్లరేషన్పైన తహసిల్దార్, ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి'' అని అన్నారు. ఇప్పటికే ఎస్సీ ఎస్టీ కులాల



బోగస్ కుల ధ్రువీకరణ పత్రాలు పొంది విద్యా ఉద్యోగాలలో ఓసిలు, బీసీలు అక్రమాలకు పాల్పడారని సీనియర్ ఐఏఎస్ అధికారి వెంకట మునియప్ప తెలిపారు. అదే విధంగా రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్ అధికారి జేసి శర్మ కమిషన్ షెడ్యూల్ కులాల జాబితాలో 16 కులాలకు పైగా వివక్షతకు లేని కులాలు ఉన్నాయని. వాటిని తొలగించవచ్చని, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక ఇచ్చినట్లు ప్రభుత్వానికి మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డప్పు చర్మకారుల రాష్ట్ర కన్వీనర్ కే నాగభూషణం మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ కృష్ణమూర్తి మాదిగ మైలవరం మండల అధ్యక్షులు కే విజయ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఉలిమెల్ల గంగులయ్య మాదిగ అంబకపల్లి అంజి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ ఫ్రాన్సిస్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో ఉచిత కంప్యూటర్ టైలరింగ్ శిక్షణ

**దెందులూరు, అక్టోబర్ 4: ( జనస్వరం) :** గ్రామీణశివారు ప్రాంతాల్లో మహిళలు నిరుద్యోగ యువతీ యువకులకు స్వయంగా ఎదిగేందుకు మండలంలోని గోపన్న పాలెం గ్రామ పరిధిలో ఉన్న సెంట్ ఫ్రాన్సిస్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ద్వారా అడ్మిషన్ ఫీజు చెల్లిస్తే ఉచితంగా రెండు నెలల పాటు కంప్యూటర్ టైలరింగ్ జిగ్ జాగ్ లాంటి విభాగాల్లో ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సాంట్ ఫ్రాన్సిస్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కస్పాండెంట్ బ్రదర్ జోసఫ్ కుమార్ తెలిపారు. ఈ ట్రైనింగ్ సెంటర్ ను గోపన్నపాలెం గ్రామంతో పాటు శివారు గ్రామాల ప్రజలందరూ నిరుద్యోగ యువత పెళ్లైన మహిళలు సైతం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం మౌలిక వసతులు కల్పన ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు సాంట్ ఫ్రాన్సిస్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.



# గోపన్నపాలెంలో దసరా ఉత్సవాలు ప్రారంభం

దెందులూరు, అక్టోబర్ 4 : (జనస్వరం) మండలంలోని గోపన్నపాలెం గ్రామంలోని కనకదుర్గమ్మ దేవి ఆలయంలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయని గోపాలపురం గ్రామం మాజీ సర్పంచ్ ఆలయ కమిటీ సభ్యుడు కొండేటి హనుమంతు తోట రామకృష్ణ జ్యోతి బాబు అచ్చారావు తదితరు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాల సందర్భంగా తొమ్మిది రోజులు పాటు తొమ్మిది అమ్మవారి అవతారాలను ప్రత్యేక పూలతోను ప్రత్యేక అలంకరణతోను అమ్మవారిని తయారు చేయడం జరుగుతుందని పెద్ద సంఖ్యలో దసరా మహోత్సవ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుంటారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



# చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పండుగ వాతావరణంలో రవినాయుడు

- శాప్ చైర్మన్‌గా పలు ఫైళ్లపై సంతకాలు
- అభినందించిన శాప్ అధికారులు, అభిమానులు
- ఘన స్వాగతం పలికిన యువగళం మిత్ర బృందం



**విజయవాడ, అక్టోబర్ 4 (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) చైర్మన్‌గా నియమితులైన అనిమిని రవినాయుడు విజయవాడలోని శాప్ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరుజిల్లా, మంగళగిరి నియోజకవర్గం, తాడేపల్లి మండలం, కొలనుకొండలోని క్యాంపు కార్యాలయం నుండి భారీ ర్యాలీతో బయలుదేరిన శాప్ చైర్మన్ రవినాయుడు, విజయవాడ బెంజి సర్కిల్‌కు చేరుకున్నారు. యువగళం టీమ్ సభ్యులు, టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత విభాగాల నుండి రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన నాయకులు, కార్యకర్తలు శాప్ చైర్మన్‌కు ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలతో సత్కరించారు. బెంజిసర్కిల్ నుండి డీజేలు, తీన్మార్, భారీ బైక్ ర్యాలీ నడుమ ఓ పండుగ వాతావరణంలో రవినాయుడు శాప్ కార్యాలయానికి చేరుకున్నారు. శాప్ కార్యాలయం వద్ద శాప్ అధికార బృందం చైర్మన్‌కు ఘన స్వాగతం పలికారు. వేద మంత్రోచ్ఛరణల మధ్య వేద పండితులు రవినాయుడికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. వేద మంత్రాల నడుమ చైర్మన్ కార్యాలయంలోకి వచ్చిన రవినాయుడు, తన కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. రవినాయుడికి, కుటుంబ సభ్యులకు వేద పండితులు ఆశీర్వచనం అందించారు. అనంతరం శాప్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సమయంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర రవాణా, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, శాప్ ఎండీ గిరీషా, ఇతర అధికారులు ఉన్నారు. కొన్ని ఫైళ్లపై రవినాయుడు చైర్మన్ హోదాలో సంతకాలు చేశారు. అనంతరం ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం ప్రాంగణంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మంచౌదరి అధ్యక్షతన నిర్వహించిన అభినందన సభ కార్యక్రమంలో శాప్ చైర్మన్ రవినాయుడు పాల్గొన్నారు. సభను ఉద్దేశించిన పలువురు మాట్లాడుతూ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ "టీడీపీలో మాత్రమే కష్టపడేవారికి మంచి పదవులు వస్తాయి అనడానికి అనిమిని రవినాయుడు ఒక నిదర్శనం. రవి కష్టాన్ని రాష్ట్రమంతా కళ్లారా చూసింది. తెలుగుయువతలో పనిచేసిన రవికి శాప్ చైర్మన్ పదవి రావడం అభినందనీయం. పాదయాత్రలో రవినాయుడు పడిన కష్టం మరువలేనిది. యువనేత పై ఈగ వాలకుండా పాదయాత్ర పూర్తయ్యేవరకు అనేక ఇబ్బందులు ఎదురైనా సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వర్తించాడు. అందుకే మంచి గుర్తింపు వచ్చింది. గతంతో పోలిస్తే 2024 ప్రభుత్వం వచ్చాక కష్టపడిన వారికి సముచితమైన విధానంలో పదవులు వస్తున్న విషయాన్ని రాష్ట్రమంతా గమనిస్తోంది. క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శాప్ చైర్మన్‌ను సమన్వయం చేస్తూ ముందుకు నడిపించాలని కోరుతున్నాను. సీఎం చంద్రబాబుకు క్రీడలంటే చాలా మక్కువ. రానున్న ఐదేళ్లలో రాష్ట్రాన్ని క్రీడలకు హబ్ గా చేయాలని సీఎం భావిస్తున్నారు. ఈ ఆశయాన్ని క్రీడాశాఖ మంత్రి, శాప్ చైర్మన్ ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నాను. గత పాలనలో చంద్రబాబు సారథ్యంలో ఏషియన్ గేమ్స్‌కు ఏపీ వేదికైంది. రానున్న కాలంలో ఈ వైభవాన్ని రాష్ట్రానికి తీసుకురావాలి. పుల్లెల గోపీచంద్ అనే వ్యక్తిని చంద్రబాబు గుర్తించి, ప్రోత్సహించి ఉండకపోతే నేడు ఒలింపిక్స్ లో సింధు అనే క్రీడాకారిణి మెడల్ సాధించేది కాదు. రానున్న ఐదేళ్లలో క్రీడాకారులను, కోచ్ లను ప్రోత్సహించి ఏపీని క్రీడల్లో అగ్రస్థానంలో నిలబెట్టాలని కోరుతున్నాను" అని అన్నారు. ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ "రవి నాయుడికి నా అభినందనలు. గత ఐదేళ్లలో రవి పడిన కష్టానికి ప్రతిఫలమే శాప్ చైర్మన్ పదవి. రాష్ట్రంలోని ఎంతోమంది యువతకు రవి ఆదర్శంగా నిలుస్తాడు. గత ఐదేళ్లలో జరిగిన అరాచకపాలనకు వ్యతిరేకంగా రవి ఎన్నో పోరాటాలు చేశాడు. అక్రమకేసులను ఎదుర్కొన్నాడు. జగన్ దుర్మార్గపు పాలనలో యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేయడంలో రవినాయుడు పాత్ర కొనియాడదగినది. గత పాలకులు ఆడుదాం ఆంధ్రా పేరుతో రాష్ట్ర భవిష్యత్తుతో ఆడుకున్నారు. రవినాయుడు రానున్న కాలంలో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని కోరుతున్నాను" అని అన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ "రవికి శాప్ చైర్మన్ ఇచ్చినందుకు సీఎం చంద్రబాబుకు నా కృతజ్ఞతలు. రాష్ట్రంలో పెద్దఎత్తున క్రీడలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు ఆశిస్తున్నారు. రాష్ట్రంలో ఒలింపిక్స్ నిర్వహించేలా అవసరమైన స్టేడియాన్ని కూడా నిర్మించాలనే లక్ష్యంతో సీఎం పనిచేస్తున్నారు. శాప్ చైర్మన్, క్రీడాశాఖమంత్రి ఇద్దరూ సీఎం ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్లాలి. వైసీపీ పాలనలో విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియాన్ని పేకాటక్లబ్బుగా మార్చారు. వైసీపీ నేతలకు స్టేడియంను కట్టబెట్టి క్రీడలను అవహేళన చేశారు. క్రీడారంగానికి గత వైభవాన్ని తీసుకు రావాలని, క్రీడాకారులను ప్రోత్సహించాలని రవినాయుడిని కోరుతున్నాను" అని అన్నారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ "యువగళం పాదయాత్ర రాష్ట్రవ్యాప్తంగా ఓ ప్రభంజనం సృష్టించింది. యువగళం పాదయాత్రలో రవినాయుడు చేసిన కృషి గర్వించదగినది. మేం రెండు రోజులు పాదయాత్రలో పాల్గొని వారం రోజులు లెగలేని పరిస్థితి ఏర్పడింది. 200రోజుల పైబడి పాదయాత్రలో యువనేత నారా లోకేష్ కు చేదోడు వాదోడుగా ఉన్న రవినాయుడికి పార్టీ అధిష్టానం శాప్ చైర్మన్ పదవిని ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నాను. కష్టపడిన ప్రతి కార్యకర్తకు టీడీపీలో భవిష్యత్తు ఉంటుందని రవినాయుడిని చూస్తే అర్థమవుతుంది. సాధారణ కార్యకర్తనైన నన్ను టీడీపీ అనతికాలంలోనే ఎమ్మెల్యేను చేసింది. యువగళం, నిజం గెలవాలి, శంఖారావం కార్యక్రమాల్లో రవినాయుడు, వలంటీర్లు విశేష సేవలందించారు" అని అన్నారు. ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు మాట్లాడుతూ అనిమిని రవినాయుడు పార్టీ పట్ల నిబద్ధత కలిగిన వ్యక్తి. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు ఎంత అవసరమో, ఆరోగ్యం కూడా అంతే అవసరం. క్రీడలు ద్వారా, వ్యాయామం ద్వారా ఎవరి ఆరోగ్యాన్ని వారే సంపాదించుకోవాలి, కాపాడుకోవాలి. కాలేజీలు, పాఠశాలల్లో గత ఐదేళ్లలో క్రీడలు నిర్వీర్యం అయ్యాయి, కనుమరుగయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, యువత, క్రీడాకారులు క్రీడలను కెరీర్ గా మలుచుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని శాప్ చైర్మన్ రవినాయుడికి విన్నపం. రాష్ట్రంలోని 26జిల్లాల్లో రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించి నిద్రావస్థలో ఉన్న క్రీడలను తిరిగి వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నాను. రవినాయుడు కష్టాన్ని గత ఐదేళ్లలో రాష్ట్రమంతా చూసింది, నేను కూడా చూశాను. యువతను రాజకీయాల్లో మరింత ప్రోత్సహించే బాధ్యతను టీడీపీ తీసుకుంటుంది. శాప్ చైర్మన్ రవి నాయుడు క్రీడారంగాన్ని ముందుకు నడిపించాలి..అభినందన సభ పెద్దఎత్తున నిర్వహించుకునే స్థాయికి ఎదగాలని కోరుతున్నాను" అని అన్నారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో అనిమిని రవినాయుడు శాప్ చైర్మన్ అయ్యారు. యువగళం పాదయాత్రను అన్నీ తానై రవి ముందుకు నడిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు రవినాయుడు చేరుకోవాలని కాంక్షిస్తున్నాను. శాప్‌ను మరింత ఉత్సాహంతో రవి ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నాను. ఎందుకంటే ఆ సామర్థ్యం రవికి ఉంది. రవినాయుడు భుజాలపై రాష్ట్ర ప్రభుత్వం గురుతరమైన బాధ్యతను పెట్టింది. పార్టీలో నిబద్ధత కలిగిన నాయకుడిగా రవినాయుడు గుర్తింపు తెచ్చుకున్నారు. రాష్ట్ర క్రీడా రంగాన్ని ముందుకు నడపడంలో రవి తనదైన శైలిలో ముందుకు వెళ్లాలని కోరుతున్నాను. రవినాయుడికి క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి అవసరమైన సహాయ, సహకారాలు, తోడ్పాటు, ప్రోత్సాహం అందించాలని మనవి చేస్తున్నాను" అని అన్నారు. మాజీ కృష్ణా జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ "క్రీడల్లో అత్యధిక పథకాలు సాధించేది మహిళలే. క్రీడల్లో మహిళలను మరింత ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారు. గత పాలకులు యువతకు, విద్యార్థులకు క్రీడలను దూరం చేశారు. ముఖ్యంగా మహిళలకు దూరం చేశారు. క్రీడల్లో మహిళల ప్రాధాన్యం తగ్గిపోతోంది, దీన్ని సవరించాల్సిన బాధ్యతను శాప్ చైర్మన్ తీసుకోవాలి. చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా క్రీడారంగానికి పూర్వవైభవాన్ని తెచ్చేందుకు శాప్ చైర్మన్ పనిచేయాలని కోరుతున్నాను. మహిళలకు క్రీడారంగంలో ప్రోత్సాహకాన్ని, రక్షణను కల్పించాలని నా విజ్ఞప్తి" అని అన్నారు. టీడీపీ నాయకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ "యువగళం పాదయాత్రను అడుగడుగునా అడ్డుకునేందుకు వైసీపీ మూకలు చేయని ప్రయత్నం లేదు. వైసీపీ దుర్మార్గపు ప్రయత్నాలంటినీ యువగళం టీమ్, రవినాయుడు ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ పాదయాత్రను ముందుకు నడిపించారు. యువనేత నారా లోకేష్ ను మైక్ లో కూడా మాట్లాడనివ్వకుండా చేసేందుకు వైసీపీ ప్రభుత్వం, పోలీసులు అనేక ప్రయత్నాలు చేశారు. అయినా ఎక్కడా వెనక్కి తగ్గలేదు. దివ్యాంగులు ఆడుకునేందుకు ఓ మంచి స్టేడియంను నిర్మించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే 30ఎకరాలు కేటాయించారు. రూ.200కోట్లతో రాష్ట్రంలోని దివ్యాంగ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి పనిచేస్తున్నారు. క్రీడాకారులతో పాటు, దివ్యాంగుల క్రీడలను కూడా శాప్ చైర్మన్ ప్రోత్సహించాలని కోరుతున్నాను" అని అన్నారు. టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ "శాప్ చైర్మన్ పదవి పదునైన కత్తి మొనమీద నిలబడడంవంటిది. కొన్నిసార్లు శాప్ తీసుకునే నిర్ణయాలతో, చిన్న చిన్న తప్పులతో క్రీడాకారుల భవిష్యత్తు తిరగబడిపోయే ప్రమాదాలున్నాయి. శాప్ చైర్మన్‌గా రవినాయుడు చాలా అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. చంద్రబాబు నాయకత్వంలో శాప్ నుండి జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారులు ఏపీ నుండి వెళ్లేందుకు శాప్ చైర్మన్ కృషి చేయాలని కోరుతున్నాను. రాష్ట్ర నలుమూలల నుండి ఉత్తమ క్రీడాకారులను వెలికి తీసి, రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పే గురుతర బాధ్యత శాప్ చైర్మన్ భుజాలపై ముఖ్యమంత్రి పెట్టారు" అని అన్నారు. టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ "సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు ఎంతో నమ్మకస్తుడు, పార్టీ పట్ల నిబద్ధత కలిగిన వ్యక్తి రవినాయుడు. చిత్తూరుజిల్లాలో టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత విభాగాలను అనేక కష్టాలు, నిర్బంధాలను అధిగమించి నిలబెట్టిన సమర్థవంతమైన లీడర్ రవినాయుడు. దుర్మార్గపు పాలనపై చేసిన న్యాయబద్ధమైన పోరాటాల్లో 57 అక్రమ కేసులను ఎదుర్కొన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ చైర్మన్ రవినాయుడు చాలా టాలెంట్ ఉన్న వ్యక్తులు. శాప్‌కు పూర్వవైభవాన్ని తీసుకొచ్చేందుకు రవినాయుడు కృషి చేయాలని కోరుతున్నాను. చిత్తూరు జిల్లాలో ఓ మాజీమంత్రి ఆడుదాం ఆంధ్ర పేరుతో...రాష్ట్ర ఖజానాను దోచుకుంది.. రాష్ట్ర భవిష్యత్తుతో ఆడుకుంది. క్రీడారంగానికి అవసరమైన ఫండ్స్ తీసుకొచ్చి, క్రీడలకు ఊతమివ్వాలని శాప్ చైర్మన్‌ను కోరుతున్నాను" అని అన్నారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ "రవినాయుడు కష్టానికి ఫలితం దక్కింది...పార్టీలోని యువతకు గౌరవం పెరిగింది. టీడీపీలో ఉన్న నాయకులంతా కార్యకర్తల స్థాయి నుండి ఎదిగిన వారే. శాప్ చాలా ప్రాధాన్యత కలిగిన సంస్థ. క్రీడారంగాన్ని ప్రోత్సహించి క్రీడాకారులను ముందుకు నడిపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లోని ఉత్తమ క్రీడాకారులను వెలికి తీసి, ఈ దేశానికి అందించే బాధ్యతను శాప్ తీసుకోవాలని కోరుతున్నాను. చరిత్రలో నిలిచిపోయేలా శాప్ కార్యక్రమాలు ఉండేలా చూడాలని శాప్ చైర్మన్‌ను కోరుతున్నాను" అని అన్నారు. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ "రాష్ట్ర ప్రభుత్వం రవినాయుడి భుజాలపై గురుతర బాధ్యతను పెట్టింది. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు హైదరాబాద్‌లో జాతీయ, అంతర్జాతీయ క్రీడలు నిర్వహించారు. 2019-24 మధ్య క్రీడలు మసకబారిపోయాయి. వైసీపీ పాలకులు క్రీడా రంగాన్ని సర్వనాశనం చేశారు. క్రీడారంగంలో గత పాలకుల దోపిడీ, దుర్మార్గాలపై సమగ్ర విచారణ జరిపించి నిజాలు నిగ్గు తేల్చాలి. రవితో 20ఏళ్లుగా నా ప్రస్థానం కొనసాగుతోంది..చాలా క్రమశిక్షణ కలిగిన నాయకుడు. గత ఐదేళ్లలో రవినాయుడు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పార్టీకోసం కష్టపడిన ప్రతిఒక్కరికీ సముచిత గౌరవం, స్థానం దక్కాలని కోరుతున్నాను" అని అన్నారు. సీడాప్ చైర్మన్ జి.దీపక్ రెడ్డి మాట్లాడుతూ "యువగళం పాదయాత్రలో రవినాయుడు చాలా గొప్పగా పనిచేశారు. క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడు. శాప్ చైర్మన్ రవి, మంత్రి రాంప్రసాద్ రెడ్డి సమన్వయంతో ముందుకెళ్లాలి. క్రీడల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలని కోరుతున్నాను. రవి సారథ్యంలో క్రీడలకు మహర్దశ వస్తుందని ఆశిస్తున్నాను" అని అన్నారు. ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ "యువగళంలో రవినాయుడు కీలకపాత్ర పోషించారు. టీడీపీ రవి కష్టానికి తగిన గౌరవం ఇచ్చింది. గ్రామీణ క్రీడలను కూడా శాప్ ప్రోత్సహించాలని కోరుతున్నాను" అని అన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు మల్లిబాబు మాట్లాడుతూ "యువగళం పాదయాత్రలో లోకేష్ రోజుకు 20కిలోమీటర్లు నడిస్తే, రవినాయుడు 40 కిలోమీటర్లు నడవాల్సిన పరిస్థితి ఉండేది. పాదయాత్రను సమర్థవంతంగా ముందుకు నడిపేందుకు ముందుకు, వెనక్కి అనేకసార్లు నడుస్తూ రవి పడిన కష్టాన్ని మేం చూశాం. నామినేటెడ్ పోస్టుల్లో రవినాయుడు పేరును చూసి రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరిగింది. రవినాయుడికి ఈ శాప్ పదవి ఇవ్వడం సమంజసమేనని అభిప్రాయం పెద్దఎత్తున వ్యక్తమైంది. పార్టీకోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ మంచి పదవులు, గౌరవం దక్కాలని కోరుతున్నాను. రాష్ట్ర రవాణా, క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ "గత ఐదేళ్లలో కష్టపడిన వారిని పార్టీ నాయకత్వం పెద్దఎత్తున ప్రోత్సహిస్తోంది, మంచి అవకాశాలు కల్పిస్తోంది. దీనికి శాప్ చైర్మన్ రవినాయుడే నిదర్శనం. మండు వేసవిని లెక్కచేయకుండా పాదయాత్రలో కీలకపాత్ర పోషించిన రవి, యువగళం టీమ్ సభ్యులకు నా అభినందనలు. జగన్మోహన్ రెడ్డికి నేను 17సంవత్సరాలు సేవలందించాను. కానీ కనీసం సర్పంచ్ స్థాయిలో కూడా నన్ను ప్రోత్సహించలేదు. కేవలం 3 సంవత్సరాల్లోనే టీడీపీ నాకు ఎమ్మెల్యే అవకాశాన్ని ఇచ్చి ప్రోత్సహించింది. మొదటి దశలోనే నన్ను మంత్రిని చేసి నా వెన్నుతట్టి నిలిచింది. నాకు కీలకమైన శాఖలు ఇచ్చింది. కష్టపడే ప్రతి ఒక్కరికీ టీడీపీలో మంచి అవకాశాలు వస్తాయి. చంద్రబాబు, ఆ తర్వాత యువనేత నారా లోకేష్‌ను సీఎంని చేసే వరకు మనమంతా కష్టపడి పనిచేయాలి. జగన్ జమానా పని అయిపోయింది... జగన్మోహన్ రెడ్డి ఓ చెల్లని రూపాయి అయిపోయాడు. జగన్ అనే ఆలోచనను ఈ రాష్ట్రం త్వరలోనే మరచిపోతుంది. తెలుగుదేశంపార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త ముందుకు రావాలని కోరుతున్నాను. రవినాయుడికి భవిష్యత్తులో మరిన్ని మంచి అవకాశాలు రావాలని ఆశిస్తున్నాను" అని అన్నారు. శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు మాట్లాడుతూ సీఎం చంద్రబాబుకు, యువనేత, మంత్రి నారా లోకేష్‌కి, తల్లి సమానురాలు అయినటువంటి నారా భువనమ్మకి పాదాభివందనం. నన్ను వెన్నుతట్టి ప్రోత్సహించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు నా కృతజ్ఞతలు. యువగళం టీమ్ సభ్యులు నా ప్రాణంతో సమానం... వాళ్లు లేనిదే నేను లేను. నాకు ఊహ తెలిసినప్పటి నుండి నేను టీడీపీలో ఉన్నాను. ఎందుకంటే నా చిన్నప్పటి నుండి చంద్రబాబుగారి నాయకత్వ లక్షణాలు గురించి వింటూ పెరిగాను. మా తాత, మా తండ్రి, నేను టీడీపీలోనే ఉన్నాం. తిరుపతి ఎస్వీ యూనివర్శిటీలో విద్యార్థి నాయకుడిగా పార్టీలో మొదలైన నా ప్రస్థానం అంచెలంచెలుగా పార్టీ అధినాయకుల ప్రోత్సాహంతో ముందుకు కొనసాగాను. నాకు శాప్ చైర్మన్ పదవి వచ్చిన తర్వాత మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కలిస్తే, సొంత తమ్ముడిలా నన్ను అక్కున చేర్చుకున్నారు. నన్ను వెనకుండి అన్నివిధాల ప్రోత్సహిస్తానని హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో దీపక్ రెడ్డి అనేక రకాలుగా యువగళం టీమ్‌కు పలు సూచనలు, సలహాలు ఇచ్చి ప్రోత్సహించారు. టీఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత జిల్లా, రాష్ట్ర విభాగాలన్నింటికీ నా కృతజ్ఞతలు, ధన్యవాదాలు. నాదెండ్ల బ్రహ్మం, మల్లిబాబు, దామచర్ల జనార్ధన్, సత్య, శ్రీరామ్ చినబాబు ఇలా అనేకమంది నా వెనకుండి ముందుకు నడిపించారు. అందరికీ నా కృతజ్ఞతలు. రెండేళ్లపాటు నా భార్య నా వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంది. నన్ను ఇబ్బందిపెట్టేందుకు పోలీసులు అనేకసార్లు నా ఇంటికి వచ్చినప్పుడు నా భార్య ధైర్యంతో ఎదుర్కొని నిలబడింది. నేను ఈరోజు ఈస్థాయికి రావడానికి నాభార్య ప్రోత్సాహం, సహకారం మరువలేనిది. శాప్ చైర్మన్‌గా రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే పర్యటిస్తాను. శాప్ ఆధ్వర్యంలో ఉన్న ఆటస్థలాలు, ఇతర స్థలాలు అన్నింటినీ పరిశీలిస్తాను. గ్రామాల్లో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాను. గత పాలనలో క్రీడారంగంలో అనేక దోపిడీలకు పాల్పడ్డారు..అన్నిటినీ వెలికితీసి ప్రజల ముందు నిలబెడతాను. టెక్నాలజీతో క్రీడలను యువతకు దగ్గర చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తాను. క్రీడాకారులకు అవసరమైన ఉత్తమమైన కోచ్‌లను అందించేందుకు చర్యలు చేపడతాను. ఉమ్మడి రాష్ట్రంలో క్రీడలకు ఉన్న ప్రాధాన్యతను తిరిగి తీసుకొచ్చేందుకు పనిచేస్తాను. శాప్ మొత్తాన్ని ప్రక్షాళన చేస్తాం...శాప్ లో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా చేస్తాను. శాప్ చైర్మన్ పదవి నాకు ఒక్కడికే గౌరవం కాదు.. టీఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత విభాగాలకు దక్కిన గౌరవంగా భావిస్తాను" అని అన్నారు. అనంతరం శాప్ చైర్మన్‌ను ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, అయితాబత్తుల ఆనందరావు, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ యాదవ్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, టీడీపీ జాతీయ కార్యాలయం మీడియా కోఆర్డినేట్ దారపనేని నరేంద్ర, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, మాజీమంత్రి పీతల సుజాత, తెలుగు అంగన్వాడీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మూల్పూరి కళ్యాణి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్, టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు డూండి రాకేష్ తదితరులు కలిసి అభినందించారు. మీటింగ్ అనంతరం శాప్ చైర్మన్‌ను కుటుంబ సభ్యులు, శాప్ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువగళం టీమ్ సభ్యులు, అభిమానులు, వివిధ క్రీడలకు చెందిన అసోసియేషన్ సభ్యులు, యూనియన్ నాయకులు పలువురు కలిసి శాలువాలు కప్పి, పూల బొకేలు, జ్ఞాపికలు అందించి అభినందించారు.



Owned by : Sake Naresh (Chairman) - 9642067900, Managed by : Jammu Sai Kalyan (Managing Director) - 7013030690, Mahendra (Sub editor) - 9866140211 REGD NO : APTEL 16144, Mail Id : janaswaramnews@gmail.com Dr.no : 9-35-4A, Illipilli Narasimha Rao Street, Opp KBN College, Kothapeta, Vijayawada - 520001.